


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 13 అక్టోబర్ 2025

పేజీలు 11




4 లో

మినీ బార్లను తలపిస్తున్న

## మద్యం షాపులు

- ఊరురా బెల్ట్ షాపులు
- మామూళ్ల మత్తులో అధికారులు

## నేడు మీ కోసం కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోండి

వివరాలు 4లో



నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్




సీఎం ఇలాఖాలో..

# సిబ్బంది కొరత..
# అందుకే మూత..



దిక్కుతోచక ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్న రోగులు

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిత్యం ప్రజలు సాయంత్రం పూట వైద్యుల అందుబాటులో లేక ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. మండల కేంద్రమైన గుడిపల్లి మండలంలో సిబ్బంది లేకపోవ డంతో ప్రభుత్వాసుపత్రి రాత్రి సమయాల్లో అప్పుడప్పుడు మూతపడడం సామాన్య ప్రజలు ఎక్కడికి వెళ్లాలో తెలియక ప్రైవేట్ ఆస్పత్రుల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ మధ్యకాలంలో సామాజిక మాధ్యమాల్లో కూడా ప్రభుత్వ ఆసుపత్రిపై అసంతృప్తి వ్యక్తపరుస్తూ వీడియోలు పెట్టడం అయినప్పటికీ కూడా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

5లో..

దళిత మహిళలపై అసభ్యంగా ప్రవర్తించినా పట్టించుకోని అధికారులు

వెటర్నరీ వర్సిటీలో కలెక్షన్ కింగ్ మారిన ప్రొఫెసర్ సూర్యనారాయణ

రెచ్చిపోతున్న

# కీచక ప్రొఫెసర్




### ఆయన అరాచకాలకు అడ్డుకట్ట లేదా..!

వీసీకి టెక్నికల్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తూ రెచ్చిపోతున్న వైనం

వర్సిటీలో ఆయన చెప్పిందే వేదంగా పాటిస్తున్న వీసీ స్థాయి అధికారులు

గతంలో అసెంబ్లీ సాక్షిగా చర్చజరిగా... పదోన్నతి పొంది వీసీ టీఓగా విధులు



హడలిపోతున్న తోటి అధ్యాపకులు, ఉద్యోగులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కీచకుడు సైతం ఆయన ఆగడాలను చూసి తలదించుకోవాల్సిందే... దళిత మహిళా ఉద్యోగులను టార్గెట్ చేస్తూ నయవంచనకు గురిచేసి నయనోభయానో క్షణాల్లో వారిని లొంగదీసుకొని వారిపై అసభ్యంగా ప్రవర్తించి లొంగదీసుకోవడం సూర్యనారాయణ నైజం. దాతలను తన మాటలతో చాకచక్యంగా మభ్యపెట్టి గోవులకు ఫీడ్ కోసం కోట్లు వసూలు చేసి లెక్కపక్కా లేకుండా తన ఖాతాలో జమచేసుకుంటారు. వర్సిటీలో ఆయనను ప్రశ్నించి వారిపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతూ అధికారులను సైతం తన చెప్పుచేతులలోకి తీసుకుంటారు. ఆధ్యాత్మిక నగరంలో రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఎంతో ఉన్నత లక్ష్యంతో

మిగతా 5లో..




కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల

# పథకాలు అందేలా కృషి చేయాలి

### బిజెఎంఎస్ జాతీయ అధ్యక్షులు శాంత్ ప్రకాష్ జాతవ్

**గూడూరు, మేజర్‌న్యూస్** దేశంలోని సంఘటిత అసంఘటిత కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను కార్మికులకు చేరేలా బీజేఎంఎస్ కృషి చేయాలని బిజెపి ఎస్టి మోర్చా మాజీ జాతీయ అధ్యక్షులు, భారతీయ జనతా మజ్దూర్ సంగ్ జాతీయ అధ్యక్షులు శాంత్ ప్రకాష్ జాతవ్ పేర్కొన్నారు. ఆదివారం గూడూరు రెండో పట్టణంలోని బ్రాహ్మణ సేవా సంఘం భవనంలో భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నాలి

మిగతా 2లో..

# కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు అందేలా కృషి చేయాలి

మొదటిపేజీ తరువాయి

మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో గూడూర్ డివిజన్ లోని బి జె ఎం ఎస్ కార్మిక సంఘాలు సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అతిథులుగా జాతీయ అధ్యక్షులు, జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ కర్ణాటక కేరళ రాష్ట్రాల అధ్యక్షులు, బాధ్యులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. జాతీయ అధ్యక్షులను రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్ యాదవ్ శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా మధుసూదన్ యాదవ్‌ను కూడా జాతీయ అధ్యక్షులు సత్కరించారు. నూతనంగా ఎన్నికైన జిల్లాల అధ్యక్షులకు జాతీయ అధ్యక్షుల ద్వారా నియామక పత్రాలను అందజేశారు.అనంతరం సందర్భంగా జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో అనేక రంగాలలో పనిచేసే కార్మికులకు ఉపాధి లేక వీధిన పడ్డారని, ముఖ్యంగా గత 5 సంవత్సరాల నుండి మైనింగ్ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్ యాదవ్ ద్వారా తెలిసిందని కేంద్ర ప్రభుత్వ చర్చించి మైనింగ్ తిరిగి ప్రారంభించే విధంగా కార్మికుల ఉపాధి కల్పించేందుకు బీజేఎంఎస్ కృషి చేస్తుందని తెలిపారు.భారతదేశంలో ఏ కేంద్ర ప్రభుత్వం చేయని విధంగా భారతీయ జనతా పార్టీ శ్రామికుల ఉపాధికి మెరుగైన అవకాశలను కల్పిస్తుందన్నారు. డిజిటల్ ఆర్థిక లావాదేవీలు పెరిగిన తరువాత ప్రపంచంలోనే అత్యధిక డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నా యన్నారు. 63శాతం వినియోగంలో డిజిటల్ వినియోగం సాధించడం భాజపా ప్రభుత్వం తో సాధ్యమైందని తెలిపారు. ఇళ్ళు లేని నిరుపేద కార్మికులకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన్ ధ్వారా కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.మరుగుదొడ్లు కూడా నిర్మింం జేస్తామన్నారు. బడి బయటి పిల్లలను పాఠశాలల్లో చేర్పించేలా బి జె ఎం ఎస్ శ్రేణులు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు నైపుణ్య రంగాల్లో శిక్షణ కల్పించి ఇతరులకు శిక్షణ పొందిన వారే పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి స్వయంగా ఇతరులకుఉపాధి కల్పించగలిగేలా భావి భారత పౌరులను తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతై నా ఉందన్నారు. పరిశ్రమలు వస్తే ఉపాధి అవకాశాలు ప్రత్యక్షంగా పరోక్షంగా అనేకమందికి అవ కాశా లు ఉంటాయన్నారు. పరిశ్రమల ద్వారా స్థానికులకు ఉపాధి కల్పించే విధంగా డిమాండ్ చేయాలన్నారు. పరిశ్రమలను కాపాడుకుందాం భవిష్యత్తును కాపాడుకుందాం అని నినాదంతో బి జె ఎం ఎస్ ముందుకు పోవాలన్నారు. ఆపరేషన్ సింధు పేరుతో పాకిస్తాన్ సైనికులకు భారత సైనికులు బుద్ధి చెప్పిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు.బీజేఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దిశెట్టి సామేలు మాట్లాడుతూ భారతదేశంలోనే కార్మికుల కోసం పోరాటం చేస్తే వ్యవస్థ బీజేఎంఎస్ అని తెలిపారు. దేశవ్యాప్తంగా 25 రాష్ట్రాల్లో బీజేఎమ్ఎస్ కమిటీలు కార్మికుల శ్రేయస్సు పనిచేస్తున్నాయన్నారు. రాష్ట్రంలోని బీజేఎంఎస్ అభివృద్ధికి వంతు కృషి చేసి బలోపేతానికి ముందుకు తీసుకుపోతారని ఆంధ్రప్రదేశ్ బీజేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నాలి మధుసూదన్ యాదవ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షులు దేవకుమార్ శర్మ, కేరళ రాష్ట్ర అధ్యక్షుడు.కె ఎం. బాలకృష్ణ, జాతీయ కార్యదర్శి వేలూరు సంతోష్ ప్రశాంత్ , జాతీయ ప్రధాన కార్యదర్శి యశ్ పవార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర నాయకులు సుధాకర్ రెడ్డి, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోజీ, బి జె ఎం ఎస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి పల్లి కోటేశ్వరరావు, ఏపీ ఏపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శివ కుమార్ యాదవ్ , నూతనంగా ఎన్నికైన వివిధ జిల్లాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా మల్టీపర్పస్ హాలు ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్** ఎస్వీయూ ఉపాధ్యాయుల కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాలును ప్రారంభించారు. ఆదివారం నలంద నగర్ లో జరిగిన కార్యక్రమానికి తుడా చైర్మన్ డాలర్స్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ సి.దివాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఎస్వియు రిజిస్టర్ భూపతి నాయుడుతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నలంద నగర్ లోని ప్రజలు డ్రైనేజీ, అభివృద్ధి, సమస్యలపై వివరించారు. స్పందించిన తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి సమస్యల పరిష్కారానికి అధికరణలతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నలంద నగర్‌లోని ధ్యానమందిరం, శివాలయం మధ్య ప్రాంతాన్ని కప్పి ఉంచడానికి డ్రైనేజీ కాలువను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. స్విమ్స్ డైరెక్టర్ ఆచార్య ఆర్వి. కుమార్ మాట్లాడుతూ విద్యా, సాంస్కృతిక కార్యకలాపాలను సులభతరం చేయడానికి స్విమ్స్ కోసం కొత్త ఆడిటోరియం ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని తెలియజేశారు. సమాజ సంక్షేమం, అభివృద్ధి పట్ల నిబద్ధత చాటుకుంటున్న డాక్టర్ దివాకర్ రెడ్డి, అన్ని ప్రముఖులు, నిర్వాహక కమిటీకి నివాసితులు ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వియు టిసిహెచ్బిఎస్ లిమిటెడ్ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎ.సాంబశివ రెడ్డి, ఎస్వియు హెల్త్ సెంటర్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ (రిటైర్డ్) డాక్టర్ వై.రాఘవ రెడ్డి, భారతీయ విద్యా భవన్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. సత్యనారాయణరాజు, మాజీ మున్సిపల్ కార్పొరేషన్ పి.మోహన్ రెడ్డి, టిసిహెచ్బిఎస్ లిమిటెడ్ కార్యదర్శి ప్రొఫెసర్ పి.రాజశేఖర రెడ్డి పాల్గొన్నారు.

## ఎం.మునికృష్ణారెడ్డికి సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ పార్టీ నాయకులు, వన్నె కుల క్షత్రియ బిసి యువ నాయకులు ఉత్సాహవంతులైన శ్రీకాళహస్తి పట్టణం



మల్లెం బాకం ముని కృష్ణారెడ్డి వైయస్సార్సీపి పట్టణ యువత అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ శుభ సందర్భంగా ఆదివారం ఏర్పేడు మండల వైఎస్ఆర్సిపి వన్నె కుల క్షత్రియుల నాయకులు ఘనంగా సన్మానం కార్యక్రమం చేయడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే బియ్యపు.మధుసూదన్ రెడ్డికి మా నాయకుడిని గుర్తించి మాకు ఈ పదవి ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీకి అహర్నిశలు కృషిచేసి వచ్చే ఎన్నికల్లో బియ్యపు మధుసూదన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఎమ్మెల్యేను చేసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో లాయర్ లక్ష్మీపతి రెడ్డి, ఎక్స్ ఎంపిటీసీ మునిరత్నం రెడ్డి, ఎక్స్ సింగిల్ విండో వైస్ చైర్మన్ వెంకటేష్ రెడ్డి, విక్రమ్, వైసిపి యువ నాయకులు మాల మునిశేఖర్ రెడ్డి, సరస్వతి కండ్రిక యువ నాయకులు వినోద్ రెడ్డి, సరస్వతి కండ్రిగ ఉపేంద్ర, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# అంబేద్కర్ విగ్రహానికి నిప్పు వెనక గుట్టు విప్పాలి

**- టిడిపి ప్రతినిధి సుధాకర్ రెడ్డి డిమాండ్**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం మండలం, దేవళంపేట లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నిప్పు సోకిన వ్యవహారం గుట్టు విప్పాలని పోలీసులను, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.కూటమి పాలనపై బురద చల్లాలని పన్నిన ఈ కుట్రపై అనేక అనుమానాలు ఉన్నాయని చెప్పారు.ఈ వ్యవహారంలో పోలీసులు కొందరు వైసిపి అగ్రనేతలను కాపాడటం కోసం కేసును నీరు కార్చారన్న అనుమానం ఉందని చెప్పారు. తప్పుడు ప్రచారం చేశారని, కులాల మధ్య చిచ్చు పెట్టాలని ప్రయత్నం చేశారని దళిత సర్పంచ్ గోవిందయ్యపై పోలీసులు కేసు పెట్టారని చెప్పారు. మరి అవే ఆరోపణలు చేసిన మాజీ డిప్యూటీ సిఎం నారాయణ స్వామిని ఎందుకు విచారించలేదని ప్రశ్నించారు. మూడవ తేదీ రాత్రి రెండు గంటలకు విగ్రహానికి నిప్పు సోకిందని తెలిపారు. టిడిపి నేతలు సతీష్ నాయుడు, కిషన్ చంద్ విగ్రహానికి నిప్పు పెట్టారని, గోవిందయ్య తప్పుడు ఆరోపణ చేశారని అన్నారు. తరువాత నారాయణ స్వామి కూడా అవే ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. నారాయణ స్వామికి ఎవరైనా తప్పుడు సమాచారం ఇచ్చారా లేక ఆయనే కుట్ర చేశారా అన్న కోణంలో దర్యాప్తు చేయాలని కోరారు. ఈ కేసులో కొందరు



కీలకమైన నేతల కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. కొందరు కోవర్ట్ నేతల పాత్ర ఉందని ఆరోపించారు. అయితే పెద్ద చేపల్ని కాపాడేందుకు పోలీసులు కేవలం గోవిందయ్యపై కేసు పెట్టి చేతులు దులుపుకున్నారని చెప్పారు. మూడు రోజులు దర్యాప్తు చేసి అంబేద్కర్ విగ్రహానికి ఎవరూ నిప్పు పెట్టలేదని పోలీసులు తేల్చారని తెలిపారు.ఒక మహిళ షెడ్డుకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారని, అక్కడ కాలుతున్న కొబ్బరి కీతులు ఎగిరి పడి అంబేద్కర్ విగ్రహం కాలిందని పోలీసులు కట్టు కథ అల్లారని ప్రజల్లో అనుమానం ఉందని చెప్పారు. అదే నిజమైతే షెడ్డుకు నిప్పు పెట్టిన వారు, వారికి సహకరించిన వారు ఎవరో నిగ్గు తేల్చాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. గోవిందయ్య ఒక్కడే అన్ని పనులు చేశారని భావించడం మూర్?త్వం అన్నారు. ఆయనకు సహకరించిన వారు ఎవరో కూడా నిగ్గు తేల్చాలని కోరారు. పోలీసులు ఆరవ తేదీ ఉదయం నగరిలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారని అన్నారు. తరువాత హఠాత్తుగా చిత్తూరులో ఎస్పీ మీడియాకు వివరాలు వెల్లడించడం జరిగిందన్నారు. ఈ అంశం కూడా అనుమానానికి దారి తీస్తున్నదని చెప్పారు. ఈ వ్యవహారంలో కొందరు అవకాశవాద నేతలు హస్తం ఉందని ప్రజలు అంటున్నారని చెప్పారు. దీనిపై సమగ్ర విచారణ చేసి కుట్ర దారులను పట్టుకోవాలని సుధాకర్ రెడ్డి కోరారు.

## బీజేపీ రాష్ట్ర నేతలను కలిసిన బిజెపి నాయకురాలు చాగణం శైలజ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి చాగణం శైలజ శ్రీకాళహస్తి దేవస్థానం పాలక మండలి ప్రత్యేక ఆహ్వానితురాలిగా నియమించిన సందర్భంగా మవిజయవాడ బిజెపి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌ని, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్‌ని కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీకాళహస్తీశ్వర



స్వామి తీర్థ ప్రసాదములు అందజేయడం జరిగింది. నాకు ఈ అవకాశం కల్పించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్‌కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డికి, బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్‌కి, రాష్ట్ర మహిళా మోర్చా నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు.

# పెండింగ్ జీతాలను విడుదల చేయండి

**- ఉద్యోగ భద్రత కల్పించి, ప్రతి నెల జీతాలు వచ్చే విధంగా చేయాలని డిమాండ్**

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ బాబు**



**కుప్పం,మేజర్ న్యూస్:** పెండింగ్ జీతాలను విడుదల చేసి తమ జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల అతిధి అధ్యాపకులు సంఘం వారు కోరారు.అదే విధంగా ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతి నెల జీతాలు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ బాబు డిమాండ్ చేశారు. కుప్పం పట్టణం లోని శ్రీ జ్ఞానానంద ఆశ్రమం నందు ఆదివారం వారు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలోని 32 ప్రభుత్వ



జూనియర్ కళాశాలలో దాదాపు 120 మందికి పైగా గత పది సంవత్సరాలుగా పనిచేస్తున్నారు వారి యొక్క సేవలను కూటమి ప్రభుత్వం గుర్తించి 2025 మే నెలలో 10 వేల రూపాయలకు జీతం నుంచి 27వేల రూపాయలు పెంచడం జరిగింది. జీతం పెరిగినందున రాష్ట్ర, జిల్లాల్లో ఉన్న ప్రతి ఒక్క అతిధిధ్యాపకులు సంతోషం వ్యక్తం చేశారు. కానీ జిల్లాలో గత విద్యా సంవత్సరం సంబంధించిన జీతాలు మరియు పెరిగిన జీతాలు ఇకను అందక చాలా తీవ్రమైన ఆర్థిక సమస్యలకు ఎదుర్కొంటున్నాము అని వారు తెలిపారు.తమ యొక్క పెండింగ్ జీతాలు విడుదల చేసి జీవితాల్లో వెలుగు నింపాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతి నెల జీతాలు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని,సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ బాబు ,కోశాధికారి సుధాకర్, జిల్లా అధ్యక్షులు ఆర్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, ట్రెజరర్ బాలకృష్ణ, రామన్, గాయత్రి సుజాత, శోభ, జిల్లాలోని అతిధిధ్యాపకులు మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పట్ల ప్రజాధరణ పెరుగుతోంది





**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఆంధ్ర రాష్ట్రంలో ప్రజలను కూటమి ప్రభుత్వం దగా చేస్తే, గత వైసిపి ప్రభుత్వం నిలువునా ముంచేసిందని ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథం పెరుగుతోందని దీనిని గుర్తించి అందరూ కలసికట్టుగా పనిచేయాలని ఏఐసిసి కార్యదర్శి, ఆంధ్ర రాష్ట్ర ఇన్చార్జ్ గణేష్ కుమార్ యాదవ్ అలాగే పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వల్లి పిలుపునిచ్చారు. గెస్ట్ లైన్ డేస్ రోడ్ లోని ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా, అలాగే నగర కమిటీ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ నేతల వ్యక్తిగత అభిప్రాయాలను, ఎదురవుతున్న సమస్యలను, ప్రజలు పడుతున్న ఇబ్బందులను, కూటమి ప్రభుత్వంపై ప్రజల మనోభావాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏఐసీసీ కార్యదర్శి గణేష్ కుమార్ యాదవ్, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వల్లి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు సమస్యగా మారుతోందని ఎటు చూసినా కూటమి నేతలు, వైసిపి నేతల మధ్య యుద్ధ వాతావరణం ప్రజలను భయాందోళనలకు గురిచేస్తోందని చెప్పారు. అదే సమయంలో సూపర్ సిక్స్ హామీలు అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనట్లు ప్రజలు బహిరంగంగానే దుమ్మెత్తి పోస్తున్నారని తెలిపారు.

గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్రంలో ప్రజలు రోడ్లపైకి వస్తున్నారని చెప్పారు. ఈ పరిస్థితుల్లో ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు నిలవాలని పిలుపునిచ్చారు. అలాగే ఓట్ చోరీపై ప్రజల సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని ఈనెల 15వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. సమావేశాలు ప్రారంభానికి ముందు తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు జిల్లా, నగర నియోజకవర్గ నేతలను పరిచయం చేయగా జిల్లా అధ్యక్షుడు బాల గురవం బాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ చింతామోహన్, పిసిసి ఉపాధ్యక్షుడు రాంభూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, కాంగ్రెస్ పార్టీ పిఎసి సభ్యురాలు పి. కమలమ్మ అలాగే వివిధ నియోజకవర్గాల ఇన్చార్జిలు, డివిజన్ అధ్యక్షులు, నియోజకవర్గ, రాష్ట్ర, నగర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవాలు

**పెనుమూరు, మేజర్ న్యూస్:** పెనుమూరు ముత్యాలమ్మ గుడి ఆవరణలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్ఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు టి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ 1976 లోనే పెనుమూరులో ఆర్ఎస్ఎస్ శాఖ ప్రారంభమైందని గుర్తుచేశారు, మనమందరం ఛత్రపతి శివాజీ వారసులమని మరచిపోయి, సొంతదేశంలోనే బానిసలుగా బ్రతుకుతున్నామని ఆయన అన్నారు. హిందువులు మనుగడ సాగించాలంటే హిందువులందరూ ఐక్యంగా ఉండాలని ఆయన సూచించారు. అలాగే స్వదేశీ వస్తువులను వాడడం వలన మనదేశ ఆర్థిక బలోపేతం అవుతుందని అన్నారు. మన సంస్కృతీ సంప్రదాయాలను, మన కుటుంబవ్యవస్థను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి.గోపాలకృష్ణ, ఆరెస్సెస్ జిల్లా పిఆర్వో పి.బాబుకిరణ్, సంఘ కార్యకర్తలు నేంద్ర, పరంధామయ్య, జితేంద్రపటేల్, హరికృష్ణ, జయచంద్రారెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.



## విశ్వ సహితి సమైక్య వారిచే గోవిందుకు పురస్కారం అవార్డు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** తిరుపతిలో ఆదివారం జరిగిన రాజ్ సంస్థల విశ్వ సాహిత సమైక్య వారి గార్ల పాట సాహితి పురస్కారం కార్వేటినగరం మండలం సిడి కండిగా గ్రామానికి చెందిన మురిసెట్టి గోవిందుకు పురస్కార అవార్డు అందుకోవడం జరిగింది. దీంతో సిడి కండిక గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ వారిని మురిసెట్టి గోవిందును అభినందించారు.

## పిఎంకె వుడా చైర్మన్ ను కలిసిన ఇర్ఫాన్, ఉమర్



**కుప్పం,మేజర్ న్యూస్:** పలమనేరు – కుప్పం – మదనపల్లె అర్బన్ డెవలప్మెంట్ అథారటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు ను ఆదివారం ఉదయం కుప్పం ఏఎంసీ డైరెక్టర్ ఇర్ఫాన్, కుప్పం మున్సిపల్ అధ్యక్షుడు ఉమర్ మర్యాద పూర్వ కంగా కలిశారు.కుప్పం నియోజక వర్గంలో ఒక్క వైద్యుడిగా,రాజకీయ నాయకుడిగా ఎంతో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించిన డాక్టర్ సురేష్ బాబుకు పిఎంకె ఉడా చైర్మన్ గా అవకాశం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ.. తనను నమ్మి పదవీ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, విద్యాశాఖ మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

**పెల్లకూరు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవని మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోషి బాయి స్పష్టం చేశారు.మండలంలోని రోసనూరు గ్రామ రెవిన్యూ లో ఉన్న సర్వే నెంబర్ 276–1 లోని 3 ఎకరాల మేత పోరంబోకు భూమి ఆక్రమణకు గురైందని గ్రామస్తులు చేసిన ఫిర్యాదు మేరకు రెవిన్యూ అధికారులు మేత పోరంబోకు భూమి పై దాడులు చేశారు.తహసీల్దార్ సిహెచ్ హరికృష్ణ ఆదేశాలు మేరకు మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోషి బాయి రోసనూరు గ్రామానికి చేరుకొని ఆక్రమణలకు గురైన మేత పోరంబోకు భూమని తొలగించడమైందని తెలిపారు.



# కార్యకర్తల సంక్షేమానికి వైసీపీలో పెద్దపీట



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గతంలో ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి నట్టే రానున్న కాలంలో కార్యకర్తల సంక్షేమానికి,రక్షణకు పెద్దపీట వేసి పార్టీ పటిష్టతకు జగన్ మోహన్ రెడ్డి కృషిచేస్తారని మండల పార్టీ కన్వీనర్ బుల్లెట్ దండపాణి స్పష్టం చేశారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు గ్రామస్థాయి పార్టీ బలోపేతానికి గ్రామ పంచాయతీ పార్టీ కమిటీల నియామకాన్ని చేపడుతున్నారు. ఆదివారం మండల పరిధిలోని సొన్నీ గానిపల్లి,ముల్లూరు కృష్ణాపురం పంచాయితీలలో పార్టీ సమావేశాలు ఏర్పాటు చేసి 15 మందితో పంచాయితీ కమిటీలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీకి పట్టుకొమ్మలైన కార్యకర్తలకు జగన్ మోహన్ రెడ్డి తీసుకొచ్చిన డిజిటల్ బుక్ కొండంత అండ అని, కార్యకర్తలకు భీమా సౌకర్యం, గుర్తింపు కార్డులు అందజేయడానికి పార్టీ కృతనిశ్చయం తో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రెస్కో చైర్మన్ చక్రపాణి రెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి, నాయకులు కృష్ణమూర్తి, విజయకుమార్, ప్రభాకర్ రెడ్డి, నాదమణి, రమేష్, మోహన్, చలపతి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాంసం దుకాణాల్లో కమిషనర్ తనిఖీలు

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని మాంసం దుకాణాల్లో ఆదివారం కమిషనర్ శ్రీనివాసరావు తనిఖీలు నిర్వహించారు. వన్ టైం యూసేజ్ ప్లాస్టిక్ కవర్లు ఎవరు వాడకూడదని ఎవరైనా వాడితే జరిమానాతో పాటు దుకాణాల లైసెన్సులు రద్దు చేస్తామని కమిషనర్ హెచ్చరించారు. పర్యావరణ రహిత కవర్లు వాడాలని దుకాణదారులకు సూచించారు. అదేవిధంగా మాంసం విక్రయాలపై కమిషనర్ శ్రీనివాసరావు ఆరాతీశారు.



### గాయత్రి దేవి అలంకరణలో
## మరగదాంబిక దేవి

**ఐరాల, (మేజర్ న్యూస్):** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి అనుబంధ ఆలయమైన మరగదాంబి క సమేత శ్రీ మణికంఠేశ్వర ఆలయంలో ఈనెల 22 సోమవారం నుంచి అత్యంత వైభవంగా జరుగుతున్న శరన్న నవరాత్రి ఉత్సవాలో భాగంగా శనివారంరాత్రి మరగదాంబి దేవి గాయత్రి దేవి అలంకరణ లో భక్తులకు దర్శనం ఇచ్చారు. తరువాత కాణిపాకం పురవీధులు గుండా అమ్మవార్లను గ్రామోత్సవం మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో పెంచల కిషోర్,ఆలయ ఎఈఓ లు రవీంద్ర బాబు,హరిమాధవరెడ్డి,ఎస్పీ కృష్ణా రెడ్డి,ప్రసాద్, ధనపాల్, ఆలయ సూపర్ డెంట్లు వాసు,కోదండపాణి, తోపాటు ప్రధాన అర్చకులు ఎన్. సోమశేఖర్, అర్చకులు ,వేదపండితులు,వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# ఏపీఐఐసీ డైరెక్టర్ మైఫోర్స్ మహేష్‌కు ఘన సన్మానం

**ఐరాల, (మేజర్ న్యూస్):** ఏపీఐఐసి డైరెక్టర్‌గా నూతనంగా నియమితులైన జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మై ఫోర్స్ మహేష్ కు మదనపల్లి కేంద్రంలో ఉన్న ఎంజి గ్రాండ్ నందు పూతలపట్టు జనసేన -నాయకులు ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా ఎం మహేష్ స్వేరో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా జనసేన పార్టీకి నిస్వార్థంగా సేవ చేస్తున్నటువంటి సీనియర్ నాయకులు జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మై ఫోర్స్ మహేష్ ఏపీఐఐసీ డైరెక్టర్ గా నియమించడం శుభసూచకమని భవిష్యత్తులో ఉమ్మడి చిత్తూరు జిల్లా, పరిసర జిల్లాల్లో పారిశ్రామిక అభివృద్ధి దిశగా అడుగులు వేయడానికి మహేష్ , రెట్టింపు స్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసి,అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అవకాశం ఉందని,ఇలాంటి యువ నాయకుడికి అవకాశం కల్పించడం హర్షణీయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య,

జిల్లా నాయకులు ఎం మహేష్ స్వేరో,యాదమరి మండల అధ్యక్షులు కుమార్,యాదమరి మండల కార్యదర్శి వేముల పవన్,తవణంపల్లి మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు(చిన్న)అజిత్ శ్రీరాములు,అనిల్ కుమార్,ప్రభాకర్,టి ఎన్ ఎస్ ప్రసాద్,త్రినాథ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ దేవస్థానం నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణస్వీకారం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం, తూర్పు కనుపూరు గ్రామంలో వెలసి ఉన్న ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం యొక్క నూతన పాలకమండలి చైర్మన్ మరియు కమిటీ సభ్యుల చేత దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె.నవీన్ కుమార్ ఆదివారం ప్రమాణస్వీకారం చేయించారు. దేవస్థానం చైర్మన్ చిల్లకూరు దశరథ రామిరెడ్డి, కమిటీ సభ్యులు అయిన ఒబ్బాయి ఉమామహేశ్వరి, అలిమెలి సుబ్రహ్మణ్యం, మేకల కమల, అన్నం మునిశేఖర్, తుపిలి పద్మ,సారంగ రమేష్, వెళ్లికొండ సుబ్రహ్మణ్యం, దువ్వూరు అనిత, పొక్కాల శ్రీలక్ష్మిలను దేవస్థానం మర్యాదలతో, వేద పండితులు ఘనంగా పూలమాలలు శాలుమాలతో సన్మానించారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ముత్యాలమ్మ దేవస్థానం చైర్మన్ చిల్లకూరు దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తమపై నమ్మకం ఉంచి పదవులు ఇచ్చిన పెద్దలందరికి ముత్యాలమ్మ దేవస్థానం చైర్మన్, కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.



## శ్రీకాళహస్తి నియోజకవర్గం తెరపైకి రాయుడు హత్య కేసు

### సంచలనమైన వీడియోలు విడుదల



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి కోట వినుత చంద్రబాబు డ్రైవర్ శ్రీనివాసులు (రాయుడు) సంచలన సెల్ఫీ ఆదివారం ఉదయం వీడియోలు వెలుగులోకి రావడం జరిగింది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డితో 2023 సంవత్సరం నవంబర్ నుండి టచ్‌లో ఉన్నట్టు, జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, కొట్టేసాయి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి అనుచరుడు సుజిత్ రెడ్డిలు రాయుడుని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో కలిపారని తెలిపాడు. కోట వినుతకి సంబంధించి రాజకీయ పరమైన వ్యక్తిగత పరమైన అన్ని విషయాలు నవంబర్ 2023 నుండి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి చేరవేసినందుకు 2024 ఎన్నికలు ఫలితాలు ముందు తనకి రూ.20 లక్షలు ఇచ్చారని తెలిపారు. కోట వినుత చంద్రబాబు, చంద్రబాబులని చంపాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశించాడని తెలిపారు. రెండు సార్లు కారు ఆక్సిడెంట్ చెయ్యడానికి ప్రయత్నించాడని, కుదరలేదని తెలిపాడు. నేరుగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి రాయుడుని కలిసి వినుత కోటా, చంద్రబాబు కోటా ప్రైవేట్ వీడియోలు తియ్యాలని బెదిరించి, భయపెట్టి, మరో రూ.30లక్షలు డబ్బులు ఆశ చూపి చెయ్యమన్నాడని, బెడ్రూంలో కెమెరాలు పెట్టి వీడియోలు తీస్తుండగా దొరికిపోయానని తెలిపారు. సంశరణమైన ఆడియో విషయాలు సెల్ఫీ వీడియోలో తెలిపాడు. కోసం ఎరుపు అసలు ఇప్పుడు ఎందుకు ఈ వీడియో బయటొచ్చినది ఎవరు సెల్ఫీ తీశాడా లేక ఎవరైనా అతని దగ్గర చెప్పిస్తూ వీడియో తీశారా అనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం పాలకమండలి చైర్మన్‌గా జనసేన పార్టీకి చెందిన కోట్టి సాయిని ప్రకటించిన రోజు నుండి జనసేన మాజీ ఇంచార్జి కోటా వినుత కొట్టే సాయి మీద ప్రెస్‌నోట్ రిలీజ్ చేయడం. ఆ తర్వాత ఈ పరిణామాలు జరగడం ఈ వీడియో బయటకు రావడం చూస్తుంటే ఇదేదో పెద్ద కుట్రలు లాగా ఉందని పలువురు చర్చించుకుంటూ ఉన్నారు. ఈ పరిణామాలు వలన కూటమి ప్రభుత్వానికి తీవ్రమైన నష్టం చేకూర్చే పరిస్థితి దాపురించిందని తెలిపారు. షాక్ తగిలే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్‌గా ఇటువంటి వివాదాలు లేని వారిని, ఆధ్యాత్మికంగా మసులుకునే వారిని, భక్తి భావాలు నిరంతరం పెంపొందించే వారిని, ఎంపిక చేసి ఉంటే బాగుండేదని పలువురు మేధావులు చర్చించుకుంటున్నారు. ఏదో కూటమి ప్రభుత్వంలో అవకాశం వచ్చింది కదా అని సంకలు గుద్దుకోవడం సరైనది కాదు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పదవి పొందాలంటే అనేక అర్హతలు కావాలి, అవి లేకపోతే కష్టం, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే వాస్తవాలు పరిశీలించి కూటమి ప్రభుత్వానికి మంచి చేయాలని కోరుతున్నారు. ఇతర పార్టీలు మీద ఉన్న కోపాన్ని శివయ్య మీద చూపించడం ఎంతవరకు సమంజసం అని శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు. నేను చెప్పిందే జరగాలని చెప్పడం సరైనది కాదు. వాస్తవాలు పరిశించాలి. శివయ్య అనుగ్రహం పొందాలి. అలాకాకుండా శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మవార్లు ఓ వ్యక్తిగతంగా వేయ రాజకీయ నాయకుడు పనిచేసిన తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పలువురు మేధావులు చర్చించుకుంటున్నారు.

## నేడు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

### నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

### జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు.



అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

నేడు తిరుపతి కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్‌కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్‌ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్‌ను వాట్సప్‌లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్‌కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మినీ బార్లను తలపిస్తున్న మద్యం షాపులు

### ఊరూరా బెల్ట్ షాపులు... మామూళ్ల మత్తులో అధికారులు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం మద్యం షాపులకు టెండర్ల ద్వారా అనుమతులు ఇచ్చింది మద్యం షాపులు ప్రధాన రహదారులు పక్కనే నెలకొల్పుడంతో మహిళలు చిన్నపిల్లలు వాహన చదువులు అటువైపు వెళ్లాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు



మద్యం షాపులకు ఆనుకుని పెద్ద పెద్ద గుడిసిలేసి పక్కనే మద్యం సేవించడానికి అన్ని ఏర్పాట్లు యజమానులు చేశారు దీంతో మద్యం షాపులు మినీ బార్లు లాగా ఏర్పాటు అయ్యాయి షాపులో అనుకునే నాణ్యతలేని తినుబండారాలు వాటర్ ప్యాకెట్లు వాటర్ బాటిల్ లో అధిక రేట్లు మద్యం ప్రియులుకు అమ్మి మద్యం ప్రియుల జోబిలకు చిల్లు పెడుతున్నారు ప్రతి గ్రామంలోనూ ఒకటి మించి బెల్ట్ షాపులను అనాధికారికంగా నిర్వహిస్తున్న అధికారులు గానీ అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు బెల్ట్ షాపుల్లో ఉదయం ఐదు గంటల నుంచి మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసిన అధికారులు మాత్రం దానికి విరుద్ధంగా విచ్చలవిడిగా బెల్ట్ షాపుకు సహకరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు ఇకనైనా ఉన్నతి స్థాయి అధికారులు శబ్దం చేసుకునే మద్యం సేవించే గుడిసెలను బెల్ట్ షాపులను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి... జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టరేట్‌లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకట నలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మంది రంలో సోమవారం ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు, నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



# సీఎం ఇలాఖాలో సిబ్బంది కొరత... అందుకే మూత

(మొదటి పేజీ తరువాయి)

**ప్రజలకు కనీస మర్యాద ఇవ్వరా...** అనారోగ్య రీత్యా ఆసుపత్రికి వెళ్లే రోగుల పట్ల అక్కడి సిబ్బంది కనీస మర్యాద ఇవ్వరా అని పలువురు బహిరంగంగా మాట్లాడుకోవడం వారి నిర్లక్ష్యానికి ఉదాహరణకు




నిలుస్తున్నాయి. ఉదయం పూట ఆసుపత్రికి వెళ్లే రోగులను వైద్యులు అందుబాటులో లేరని గంటల కొద్ది నిరీక్షింప చేసి పక్కనే ఉన్న ప్రైవేటు క్లినిక్ లకు వెళ్లే విధంగా అక్కడ ఉన్న సిబ్బంది ఎప్పుడో చేయిస్తున్నారని పలువురు వాపోతున్నారు. చాలావరకు గ్రామంలోని ప్రజలు వైద్యులు అందుబాటులో ఉండరని అనుకుని పక్కనే ఉన్న ఆర్ఎంపి క్లినిక్ లకు వెళ్లి వైద్యం తీసుకొని తీవ్రంగా నష్టపోతున్నారని స్థానికులు ఎప్పటికప్పుడు చెప్తూనే ఉన్నా కూడా సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారించకుండా ఉండడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది.

**సిబ్బంది లేరు వైద్యం ఎలా అందిస్తాం...** ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండవలసిన సిబ్బందికి కన్నా తక్కువగా ఉండటం వలన సమయానికి అందుబాటులో ఉండలేకపోతున్నామనీ, రాత్రి సమయంలో అందుబాటులో ఉండాల్సిన వైద్యుడు కూడా అప్పుడప్పుడు కొసమెరుపులాగా వచ్చి వెళుతున్నారని కేవలం నర్సులు మాత్రమే ఉన్నారని అక్కడికి వెళ్లినా కూడా కేవలం వారి దగ్గర ఉన్న ఒకటి రెండు మందులు ఇచ్చి వీటితో సర్దుకోమని చెప్పడం ఏమీ తెలియని అమాయక ప్రజలు వాటిని మాత్రమే ఉపయోగించుకుంటూ అనారోగ్యాల బారిన పడుతున్నారాని ప్రజలు మాట్లాడుకోవడం, అదేవిధంగా సిబ్బంది కొరత అంటున్న వైద్య అధికారి నిబంధనలు మేరకు రాత్రి వేళలో కచ్చితంగా ఉండాలని తెలియదా,అలాగే ప్రతినెల హెచ్ఆర్ కింద అద్దెను జోబ్బులోకి వేసుకుంటున్న అధికారి తీరి పలు విమర్శలకు దారితీస్తున్నాయి .దీనితో రాత్రి వేళల్లో అత్యవసర పరిస్థితిలో ఆసుపత్రి నీ ఆశ్రయించే వారికి నర్సులు వైద్య అధికారిగా మరి రోగులకు చికిత్స అందించవలసిన స్థితి నెలకొంది ఒక్క వేళ్ళ వారు అందించే వైద్యం తారుమారు అయితే ఆ రోగి ప్రాణాలు గాలిలోకి కలసి పోయే ప్రమాదం ఎంతైనా ఉంది. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా జిల్లా వైద్యాధికారులు స్పందించి తమకు 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు. తమ సమస్యలను తమ నాయకుడు పరిష్కరిస్తారు అంటున్న గుడిపల్లి ప్రజలు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నియోజకవర్గంలో కంచుకోటగా అత్యంత ప్రీతిపాత్రమైన మండలంగా గుడిపల్లి మండలం ఎప్పుడు ఉంటుందని ఆయన తన గుడిపల్లి మండల ప్రజలను ఎప్పుడు కంటికి రెప్పలా కాపాడుకుంటాడని. ఆయన అధికారంలోకి రాగానే మండలంలోని ప్రతి గ్రామానికి వైద్య సేవలు అందుతుందని కానీ కొంతమంది వలన ఆయనకు చెడ్డ పేరు వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి సమస్యలపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని తమ సమస్యలకు పరిష్కారం చూపాలని గుడిపల్లి మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# రెచ్చిపోతున్న కీచక ప్రొఫెసర్

(మొదటి పేజీ తరువాయి)



ఏర్పాటు చేసి ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో కలుపు మొక్కగా అధికారులను సైతం శాసిస్తున్న ఇంటిగ్రేటెడ్ లైవ్ స్టాక్ ఫామ్ ప్రొఫెసర్, ప్రస్తుత వీసీ టెక్నికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ సూర్యనారాయణ. దళిత మహిళను వేదించి నరయాతన పెట్టినా ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో ప్రొఫెసర్ సూర్యనారాయణ అరాచాకాలకు అడ్డు అదుపూ లేకుండా పోతోంది. దళిత మహిళలను వేదించడం, తన మాటకారీ తనంతో వర్సిటీ అధికారులను సైతం భయభ్రాంతులకు గురిచేసి లొంగదీసుకోవడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో ఎంతోమంది మహిళలు ఆయన నయవంచనకు గురయ్యారు. కొందరు ఆయన అరాచకాలకు భయపడి బహిరంగంగా రాష్ట్ర ప్రభుత్వానికి, వీసీ స్థాయికి అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకున్న నాథుడేలేడు. ఆయన ఆగడాలు ఇక్కడితో పూర్తికాలేదు. గరివిడి వెటర్నరీ కళాశాలలో సైతం ఓ దలిళత ఉద్యోగినితో పాటు విద్యార్థులపై కన్నెశాడు. వారిని శారీరకంగా వంచించి నరకం చూపించారు. ఏమీ చేయలేని దయనీయ స్థితిలో ఆమె అప్పటిలో అధికారులకు ఫిర్యాదు చేసినా ఏ అధికారి ఆమె ఫిర్యాదును పట్టించుకున్న పాపాన పోలేదు.

**అసెంబ్లీలో చర్చజరిగానా.... పదోన్నతితో సత్కరించారు...** వెటర్నరీ వర్సిటీలో ప్రొఫెసర్ సూర్యనారాయణ చేస్తున్న అరాచకాలపై గతంలో అసెంబ్లీ సాక్షిగా అప్పటి ప్రతిపక్ష నేత గళం విప్పి ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కానీ ఆయన వెనుక ఏ అరాచక శక్తులు పనిచేశాయో ప్రజా ప్రతినిధులకు కోట్లు ముడుపులు అప్పజెప్పారో తెలియదుకానీ ఇప్పటి వరకు ఆయనపై చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. అటు ప్రభుత్వం, ఉన్నత విద్యామండలి, ఇటు వర్సిటీ అధికారులు ఇప్పటికీ ఆయనకు వంత పాడుతు పదోన్నతి ఇవ్వడం గమనార్హం. ప్రస్తుతం ఆయన వీసీ కి టెక్నిలక్ ఆఫీసర్గా, లైవ్ స్టాక్ విభాగంలో ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తూ తనను ఎవరూ అడ్డుకోలేరంటూ మీసాలు తిప్పతూ తొడగొడుతున్నారు.

**నేటికీ ఆయన చెప్పించేదే వేదం....** ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో ప్రొఫెసర్ సూర్యనారాయణ అరాచకాలు కొనసాగుతూనే ఉన్నాయి. వీసీ టెక్నికల్ ఆఫీసర్‌గా పనిచేస్తూ ఆయన చెప్పిందే వేదంగా వీసీతో పాటు ఉన్నతాధికారులు పాటించి తీరాల్సిందే. అధికారులను సైతం ఆయన చెప్పుచేతలో పెట్టుకుని అంతాతానై వర్సిటీని నడిపిస్తున్నారని అధ్యాపకులు, ఉద్యోగులు వాపోతున్నారు. తమ గోడు ఎవరికి చెప్పుకోలేని స్థితి మహిళా ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయనపై ఇప్పటికే ప్రిన్సిపల్ సెక్రటెరీ స్థాయి ఆధ్వర్యంలో విచారణ జరుగుతున్నా ఆయన అరాచకాలు కొనసాగుతుండటం విచారకరం.

**విరాళాల సేకరించి ప్రభుత్వఖజానాకు గండి....** ప్రొఫెసర్ సూర్యనారాయణ మహిళలపై వేధింపులు ఒక ప్రస్థావనైతే, ఆయన మరో తిమింగళం అనే విషయం చాలా మందికి తెలియని విషయం. మూగజీవుల ఆహారం కోసం దాతలుఅందించే లక్షల నగదును తన ఖాతాలోకి జమచేసుకుని తనవ్యవహారాలను చక్కబెట్టుకుంటూ వచ్చారు. కోట్లలో ప్రభుత్వ, వర్సిటీ ఖజానాకు గండి కొడుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గత 5 ఏళ్ల నుంచి గోవుల ఆహారం కోసం దాతలు ఇచ్చిన కోట్ల రూపాయల మొత్తానికి కనీసం లెక్కపక్కాలేకుండా స్వాహా చేసినట్లు ఆధారాలతో సైతం ఆయన పట్టుపడ్డారు. కానీ అధికారులు ఆయనపై వచ్చిన అభియోగాలను లెక్కచేయకుండా కనీసం విచారణ పేరుతో కాలయాపన చేస్తూ నెట్టుకొస్తున్నారంటే ఆయన ఏ అధికారికి ఎంత మొత్తం అప్పజెప్పారో అధికారులను ఎలా భయభ్రాంతులకు గురి చేశారో అర్థమవుతోంది. ఆయనపై తక్షణం అధికారులు స్పందించి వర్సిటీ నుంచి బయటకు పంపితేగానీ వర్సిటీలో మహిళలకు, ఉద్యోగులకు రక్షణ దొరకదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నేడు నగరపాలక సంస్థలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ తెలియజేశారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్సవాలు

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలానికి చెందిన తుంబపాలెం గ్రామపంచాయతీ, తుంబపాలెం గ్రామంలో వెలిసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన ఉత్సవాలు, రాత్రి స్వామివారు గ్రామంలో ఊరేగుతూ భక్తులకు కనులు విందుగా దర్శనమిచ్చారు. గ్రామంలో ఉన్న దేవరెద్దును అలంకరించి స్వామి వారు ఊరేగుతున్న పురవీధుల్లో స్వామివారి ముందు వెళ్లాయి. బ్రహ్మోత్సవం భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోదండయాదవ, ఎంపీటీసీ, గ్రామస్తులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



# పంటపొలాల్లో గజరాజుల బీభత్సం

## వరి పంట ధ్వంసం - రైతన్నలకు నష్టం

## సకాలంలో స్పందించని అటవీ అధికారులు

## నిద్రలేక భయభ్రాంతులకు గురవుతున్న రైతాంగం



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** పంట పొలాలపై ఏనుగుల దాడులు



తీవ్రమౌతున్నాయి. అటవీప్రాంతంలో నుంచి పంటపొలాలపై పడి అందినంత తిని పంటలను తొక్కుతూ నాశనం చేస్తున్నాయి. పంట కోతకు సిద్ధంగా ఉన్న సమయంలో ఏనుగులు దాడులతో రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారు. గ్రామస్తుల వివరాల మేరకు మండలంలోని యల్లంపల్లిలోని అటవీ సమీపంలో ఉన్న పంట పొలాలపై శుక్ర, శనివారము రాత్రి సుమారు 11 ఏనుగుల గుంపు చేరుకున్నాయి. రాత్రి 7 గంటలకు ఏనుగులను గుర్తించిన గ్రామస్తులు అటవీ అధికారులకు సమాచారం అందించారు. రెండు గంటల పాటు అటవీ అధికారులు రాకపోవడంతో పంట పొలాలను తొక్కి నాశనం చేసినట్లుగా గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రంగంపేటలో ఉంటున్న అధికారులు రాకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం 5కిలో మీటర్ల దూరం రావడానికి అధికారులకు ఇంత సమయం పట్టుతుందా అని అధికాతలరులను నిలదీశారు. సమాచారం అందించిన వెంటనే ఘటన స్థలానికి చేరుకుని ఉంటే నష్ట తీవ్రత తగ్గేదని, అయితే అటవీ అధికారులు నిర్లక్ష్యంగా కారణంగా తమ పంటలు ధ్వంసమయ్యాయని రైతులు ఆవేదన చెందారు. కష్టపడి పండించిన పంట చేతికి రాకపోవడంతో తీవ్ర అప్పుల పాలవుతున్నామంటూ వాపోతున్నారు. చివరకు అర్ధరాత్రి తర్వాత గ్రామస్తులు, అటవీ అధికారులు సంయుక్తంగా బాణాసంచా పేల్చూతూ, కేకలు వేయడంతో ఏనుగులు అడవుల్లోకి వెళ్లిపోయాయి. అయితే రాత్రులు ఏనుగులు వచ్చే అవకాశం ఉండటంతో యల్లంపల్లితో పాటు పరిసర అటవీ సమీప గ్రామ ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

## చేతిపంపులు ఏర్పాటుపై హర్షం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని మొలకలపూడి పంచాయితీ గిరిజన, దళిత కాలనీలలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం చేతిపంపులు ఏర్పాటు చేయడం పై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సహకారంతో గిరిజన కాలనీలో రెండు,దళిత కాలనీలో ఒకటి మొత్తం మూడు చేతిపంపులను నూతనంగా ఏర్పాటు చేసినట్లు వాకాడు ఏఎంసి డైరెక్టర్ దొడ్డగ వెంకటరమణయ్య తెలిపారు. అడిగిన వెంటనే శాసన సభ్యులు స్పందించి రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని కాలనీలలో నీటి ఎద్దడి నివారణకు నూతన చేతి పంపులను ఏర్పాటు చేయడంపై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకుల నిబద్ధతను కొనియాడారు. కాగా నూతనంగా ఏర్పాటు చేసిన చేతిపంపులను ఆదివారం స్థానిక సాగునీటి సంఘం అధ్యక్షులు, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు వెదనపర్తి రాజగోపాల్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ దొడ్డగ వెంకటరమణయ్య,స్థానిక నాయకులు సుంకర కృష్ణ యాదవ్, జనసేన నాయకులు టక్కోలు మునిశేఖర్‌లు ప్రారంభించారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** వారంతా ఒకే కళాశాల చదువుకున్నారు. చదువు పూర్తి అయిన తర్వాత ఎవరికి వారే ఉపాధ్యాయులుగా వెళ్ళిపోయారు. ఎవరు ఏ పాఠశాలలో పనిచేస్తున్నారు. ఎవరు ఎక్కడ స్థిరపడ్డారు ఎవరికి తెలియదు. ఎక్కడ ఒకరో ఎందరో అప్పుడప్పుడు కలుసుకొని మాట్లాడుకుంటున్నారు. ఇతర మిత్రుల గురించి మాకు చెప్పేవారు తప్ప పెద్దగా పరిచయం లేని వారు మార్గ మారిపోయారు. ఇంతలో ఒక ఫోన్ కాల్ తమ డైట్ కళాశాలలో జ్ఞాపకాలు గుర్తు చేర్చుకొని మనం కలిసి చదువుకున్న డైట్ కళాశాలలో ఒకప్పుడు స్నేహితులతో 35 సంవత్సరాల తర్వాత మళ్లీ డైట్ విద్యార్థులుగా మారిపోయాం 1990 సంవత్సరంలో విద్యా సంవత్సరంలో డైట్ చేసిన విద్యార్థులు ఆదివారం డైట్‌కళాశాలలో అపూర్వ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గురువులకు ఘనసన్మానం అప్పటి డైట్ కళాశాలలో పనిచేసిన అధ్యాపకులు చంద్రయ్య, చిట్టిబాబు, రంగారెడ్డి సుందరయ్య యోగానంద నాయుడు కుమార్ వైస్ ప్రిన్సిపాల్ దామోదరం ను ఘనంగా సన్మానించారు. అనంతరం అధ్యాపకులుగా పనిచేస్తున్న మృతి చెందిన వారికి కూడా చదివిన మృతి చెందిన వారికి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. పూర్వ విద్యార్థులు చంగల్ రాజు, రాబర్ట్ నరేంద్ర భారతి లావణ్య నీలకంఠం మురళి పాల్గొన్నారు.



## నేత్రదానంతో ఇతరుల జీవితాల్లో వెలుగు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పదిమందికి ఆదర్శంగా నిలిచిన పురుషోత్తం తాను మరణించిన తన నేత్రాలు ఇతరులకు పనికొచ్చే విధంగా భార్య కావేరి పాకం సుమలత పిల్లలు ఆలోచనతో నేత్రదానం చేశారు. నాయుడుపేట గాంధీ మందిరం వద్ద నివసిస్తున్న కావేరి పాకం పురుషోత్తం(48) బ్రెయిన్ డెడ్ మృతి చెందడంతో అతని నేత్రాలను హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్‌కు దానం చేయడం జరిగింది. మాట్లాడుతూ భార్యా పిల్లలు మాట్లాడుతూ తను మరణించిన ఆయన నేత్రాలు మరొకరికి పనికొచ్చే విధంగా చేయడం మంచి విషయమన్నారు. భర్తను పోగొట్టుకొని ఇంత బాధలో కూడా తాను ఇతరులకు పనికొచ్చే విధంగా నేత్రదానం నిర్ణయం తీసుకోవడం బంధువులు స్నేహితులు పట్టణ ప్రజలు ఆమెను, పిల్లలను ఓదార్చి, ప్రశంసిస్తున్నారు.





## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరంలో రాస్ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు గంగాధర్ నెల్లూరు వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ కృపాలక్ష్మి జన్మదిన సందర్భంగా వైయస్సార్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అయ్యా అధికారులారా.. మా రోడ్డు బాగు చేసి ఇవ్వండి

### ఆదమరిస్తే అనంతలోకాలకి వెళ్లే విధంగా త్రి రాష్ట్ర కూడలి రోడ్డు

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మూడు రాష్ట్రాల ప్రజలకు ఉపయోగపడే రహదారి వర్షాలకు కోతకుగురై రోడ్డు మొత్తం మట్టి కొట్టుకుపోయి కాలువలు ఏర్పడడంతో నిత్యం రాకపోకలు సాగిస్తున్న రహదారిపై వాహన చోదకులు ఆ రోడ్డుపై పడి గాయాల బారిన పడుతూ వారి ప్రాణాలు అరిచేతుల్లో పట్టుకున్న ప్రయాణం చేస్తున్నా ఇటువైపు వెళ్తూ చూస్తూ కూడా సంబంధిత అధికారులు కనీసం రోడ్డుకు మట్టి కూడా వెయ్యని దౌర్భాగ్య స్థితిలో అధికారులు ఉండడం ప్రజల వద్ద నుండి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. గుడిపల్లి నుండి సంగనపల్లి మరియు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలకు ప్రధాన రహదారిగా ఉన్నటువంటి ఈ రోడ్డు చాలా కాలం నుండి మట్టి రోడ్డు గానే దర్శనమిస్తుంది. హంద్రీనీవా కాలువ పనుల కోసం రోడ్డును తవ్వి మట్టి వేయడంతో రోడ్డు పనులు ఎక్కడికక్కడ ఆగిపోయి ఆ మట్టి రోడ్డుపైనే వాహనాలు రాకపోకలు సాగిస్తూ ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. మొన్న కురిసిన వర్షానికి ఉన్న మట్టికాస్త కొట్టుకుపోవడంతో ద్విచక్ర వాహన



దారులు రాత్రి వేళల్లో మట్టి రోడ్ల ఏర్పడినకాలువలు కనిపించక వాటిలో పడి తీవ్రగాయాల పాలవుతున్నారు. ఆదివారం కేవలంగంట సమయంలో పదిమంది వాహనదారులకు పైగా ఆ రహదారుల పడిపోవడం ఎందుకు ఉదాహరణగా అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పట్టినట్టు కనిపిస్తుంది. స్థానికంగా ఉన్నటువంటి ప్రజలు ఇంత జరుగుతున్నా కూడా అధికారులు ఇంత నిర్లక్ష్యం వ్యవహరించడం సరికాదని ఇటువంటి వాటిపై ప్రభుత్వం స్పందించి వెంటనే రోడ్డు మరమ్మత్తు పనులు చేయాలని అధికారులను ప్రజలు కోరుకుంటున్నారు.

## గుండెపోటుతో వైఎస్ఆర్సీపీ మండల కార్యదర్శి మృతి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సీపీ చిట్టమూరు మండల కార్యదర్శి, ఏఎంసీ మాజీ డైరెక్టర్, మండలంలోని తంబుగారిపాలెం గ్రామానికి చెందిన చింతలమూడి మనోహర్(55) ఆదివారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందారు. స్థానికుల కథనం మేరకు ఆదివారం మధ్యాహ్నం వరకు ఆరోగ్యంగా ఉన్న మనోహర్ మధ్యాహ్నం





ఒక్కసారిగా చాతి భాగంలో నొప్పి రావడంతో ఆస్పత్రికి తీసుకెళ్తున్న సమయంలో మార్గమధ్యంలో మృతి చెందారని తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, వైయస్సార్సీపి గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరుగ మురళీధర్, ఆ పార్టీ మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, వైఎస్ఆర్సీపీ మండల,స్థానిక నాయకులు పలువురు మనోహర్ భౌతికఖాయానికి పూలమాలలు వేసి,నివాళులర్పించి, మృతికి సంతాపం,కుటుంబానికి సానుభూతి తెలియజేసి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

## జీఓ నెంబర్ 138ప్రకారం వేతనాలు ఇవ్వాలి

### ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి చంద్ర డిమాండ్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు సమానపనికి సమాన వేతనం అమలు చేయాలని, రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖ, వైద్యవిధాన పరిషత్‌లో హాస్పిటల్లోనూ, మెడికల్ కళాశాలలో, డిస్పెన్సరీలో పని చేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ కార్మికులకు, ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ పోరాట ఫలితంగా జివో నెంబర్ 138 రావడం జరిగిందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరిచంద్ర తెలిపారు. ఆదివారం వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించి కాంట్రాక్టర్లకి అప్పజెప్పడం జరిగిందని, కాంటాక్ట్ దక్కించుకున్న ఏజెన్సీలు కొత్త జీవో ప్రకారం కార్మికులకు 18,600జీతం ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, 4 వారాంతపు సెలవులతో పాటు ఆర్జిత సెలవులు, 2 జతల యూనిఫార్మ్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కొత్తగా వచ్చిన ఏజెన్సీ కాంట్రాక్టర్లు 8 వ తరగతి విద్యార్హత ఉండాలని, 50 సంవత్సరాలు నిండిన వారు పనిలో ఉండకూడదని లాంటి కారణాలతో కార్మికులను వేధిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 13న జిల్లాలోని అన్ని కలెక్టర్, ఆసుపత్రి,రెవెన్యూ కార్యాలయల ముందు ప్రదర్శన నిర్వహించి కార్మికుల సమస్యలతోకూడిన వినతి పత్రాలను కలెక్టర్లకు సమర్పించాలని వారు పిలుపునిచ్చారు. గతంలో ఉన్నటువంటి కాంట్రాక్టర్ల డిపాజిట్లను బ్లాక్‌చేసి శానిటేషన్ సెక్యూరిటీ సిబ్బందులకు పెండింగ్లో ఉన్న మూడునెలల జీతాలు, పిఎఫ్, ఈఎస్ఐలు కార్మికులకు జమ చేసిన తరువాతనే వారి డిపాజిట్లను సంబంధిత ఏజెన్సీ వాళ్లకు క్లియర్ చేయాలని డిమాండ్ చేస్తామన్నారు. జిల్లా లోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు సంబంధించి శానిటేషన్ సెక్యూరిటీ కార్మికులు కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసన తెలిపి అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించనున్నామన్నారు.

## జర్నలిస్టు శివమూర్తికి లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** సీనియర్ పాత్రికేయులు ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు శివమూర్తి ను లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డుతో ఘనంగా సన్మానించారు. ఆదివారం తిరుపతి లోని మహతి ఆడిటోరియంలో భారతీయ సాంస్కృతిక ఉత్సవం 2025లో భాగంగా జరిగిన వే ఫౌండేషన్ 12వ వార్షికోత్సవ వేడుకలను ఫౌండర్ చైర్మన్ డాక్టర్ పైడి అంకయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జర్నలిజంతో పాటు ఉత్తమ సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు సీనియర్ పాత్రికేయులు శివమూర్తిని మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. శివమూర్తి మాట్లాడుతూ వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పైడి అంకయ్య సేవలను కొనియాడారు. సమాజసేవకులను గుర్తించి ఉత్తమ పురస్కారాలు అందజేయడంతో వారు మరింత ఉత్సాహంగా ముందుకు వెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిమిక్రీ విజయ్‌కుమార్, నల్ల రాధాకృష్ణ, ఎంపీ ప్రసాద్, లింగుట్ల రమేష్‌నాథ్, రాష్ట్రంలోని ప్రముఖులు, జర్నలిస్టుల, స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకులు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# టీటీడీ పేరుతో టపాకాయలు చట్టబద్ధంగా అమ్ముతున్నారా?

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగులకు టపాకాయలు సొసైటీ కస్టమర్ స్టోర్ పేరుతో నిబంధనలు లేనిప్పటికీ విక్రయిస్తు టన్నారని దీనిపైన తిరుపతి బాలాజీ క్రాకర్స్ అసోసియేషన్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం లో బాలాజీ క్రాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా టిటిడి సొసైటీ కోఆపరేటివ్ స్టోర్లో విక్రయిస్తున్న టపాసులు వల్ల తమ వ్యాపారానికి నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. తిరుపతిలోని డిబిఆర్ హాస్పిటల్ రోడ్డు, రాశి బిల్డింగు ఎదురుగా, నెహ్రూ మున్సిపల్‌హైస్కూల్ గ్రౌండ్‌లో ప్రభుత్వ నిబంధనల తో మూడు చోట్ల టపాకాయలు విక్రయిస్తున్నామని, సరసమైన ధరలకు తిరుపతి పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటాయని, పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్‌నాయకులు శ్రీనివాసులు, మురళి, మురళీకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



# ఘనంగా టీడీపీ ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు

**ఎర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** టీడీపీ ఎర్రావారిపాలెం మండల ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వర నాయుడు జన్మదిన వేడుకలు కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం బోడేవాండ్ల పల్లి శివాలయం దగ్గర పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఉమామహేశ్వర్ నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని సహకారంతో ప్రజాసేవ చేయడం తన కర్తవ్యమన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పీఆర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా చెంచురత్నం యాదవ్

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా శశిధర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, నాలుగోసారి, సి.చెంచురత్నం యాదవ్, కోశాధి కారిగా నాలుగోసారి చంద్ర శేఖర్ రెడ్డి, రాష్ట్రకౌన్సిలర్‌గా లక్ష్మీపతి యాదవ్, గిరిధర్ రెడ్డి, చక్రపాణి, త్రివిక్రమ రావు, ఉపాధ్యక్షులుగా మూర్తి, వాణి, లోకేష్, కుమార్ సంయుక్త కార్యదర్శిగా ఆలీ, లక్ష్మీనారాయణలు ఎన్నికయ్యారని, వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఉమ్మడి చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ అందరికీ కూడా పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో పంచాయతీరాజ్ మినిస్ట్రీలు ఎంప్లాయిస్‌కి సంబంధించి ఏ విధమైన సమస్యలు ఎదురైన ముందుండి తీరుస్తామని ఎన్నిక కాబడినటువంటి సభ్యులందరూ కూడా దైవ సాక్షిగా ప్రమాణం చేయడం జరిగింది.



# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పూతలపట్టు 71 వ జాతీయ రహదారి అక్కగారిపేట వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు.గాయపడిన వారిని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఓ వ్యక్తి ఆదివారం మరణించాడు. చనిపోయిన వ్యక్తి వివరాలు తెలియకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కె. నాగరాజు తెలిపారు.

# వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** శ్రీచైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకురాలు డాక్టర్ ఝాన్సీ లక్ష్మీ వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈమేరకు ఆదివారం ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులను అప్రమత్తం చేశారు. ఆమె మాట్లాడుతూ క్రమశిక్షణ ఆవశ్యకతను ఉదాహరణ ద్వారా వివరించారు. రామాయణ భారత భాగవతంలోని అంశాలను వ్యక్తిత్వ వికాసానికి అన్వయిస్తూ మార్గ నిర్దేశం చేశారు. చిన్న సంస్థగా ప్రారంభించి ఆసియాలోని అతిపెద్ద విద్యాసంస్థగా ఎదిగిన విధానాన్ని వివరించారు. ఒక వ్యక్తి ఏ విధంగా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు విషయాన్ని తెలియజేశారు. సంస్థలు పనిచేస్తూ ప్రగతిని సాధిస్తున్నాయో చెప్పారు. శ్రీచైతన్య విద్యా సంస్థలలో చదువుతున్న ప్రతి విద్యార్థి కల సాకారం కోసం ప్రతి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని, తద్వారా సమాజంలో అనేకమంది సంతోషంగా ఉండేటట్లు జరిగే కృషిని కొనసాగించవచ్చు అని సూచించారు. కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల కాలేజీ ఏజీఎం బి.వి.ప్రసాద్, స్కూల్స్ ఏజీఎం సురేష్, కాలేజీ డీన్ లు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



# గుమ్మడి జయరామిరెడ్డికి డాక్టరేట్ ప్రదానం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మికవేత్త, వేదాంత ఉపన్యాసకుడు, తెలుగు పండితుడు గుమ్మడి జయరామిరెడ్డికి గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. జయరామరెడ్డి ఉపన్యాసాలు సమాజంలో శాంతి, సౌఖ్యాలు నింపడానికి దోహదం చేస్తున్నాయని, వాటిలో అద్వైతం, తత్వం తద్వారా సమాజంలో సర్వ మానవ సౌభ్రాతృత్వ నెలకొల్పడానికి తోడ్పడుతున్నాయని గ్రహించి జయరామరెడ్డికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఐరాల మండలం మిట్టూరు గ్రామానికి చెందిన జయరామిరెడ్డి నగరంలోని వివిధ విద్యాసంస్థల్లో తెలుగు పండితులుగా పని చేశారు. బెంగుళూరు విశ్వవిద్యాలయం నుండి ఎంఏ తెలుగు పట్టభద్రులయ్యారు. వివిధ సాహితీ సంస్థలు ఆయనకు భాషా భూషణ, ఆధ్యాత్మిక ఉపన్యాస కేసరి మొదలైన బిరుదులిచ్చాయి. జయరామిరెడ్డి గౌరవ డాక్టరేట్ పొందడం పట్ల చైతన్య సాహితి సంస్థ అధ్యక్షులు రాగూరు నాగిరెడ్డి, హరివిల్లు అధ్యక్షులు హరినాయుడు, శతావధాని ఆముదాల మురళీ, స్నేహితులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



# విద్యార్థులకు ప్లే అండ్ లెర్న్ మెటీరియల్ అందజేత

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కరకంబాడి రోడ్డులోని రాస్ మానసిక రోగుల పిల్లలకు ప్రేరణ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ప్లే అండ్ లెర్న్ మెటీరియల్ ఉచితంగా అందజేశారు. కరకంబాడి బ్రాంచ్‌లో ప్లే అండ్ లెర్న్ ఈవెంట్‌ను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రేరణ హెల్పింగ్ సొసైటీకోశాధికారి తరుణ్ మాట్లాడుతూ మెంటల్లీ చాలెంజ్ పిల్లలకు ప్లే అండ్ లెర్న్ మెటీరియల్ అవసరమని రాస్ సిబ్బంది విజ్ఞప్తి మేరకు దాతలసహాయంతో అందజేశామన్నారు. ఈ కార్యక్రమం పిల్లలను ఎంతో ఉత్సాహపరిచిందన్నారు. తమ సంస్థ ద్వారా 13ఏళ్లుగా రాస్ పిల్లలతో అనుబంధాన్ని కొనసాగిస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం ప్రత్యేకమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, తమకు సహకరించిన దాతలకు, వాలంటీర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు, వాలంటీర్లు, దాతలు పాల్గొన్నారు.



# భక్తులతో కిటకిటలాడిన బోయకొండ

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది. కొండదినం కావడంతో ఉదయాన్నే అమ్మవారికి అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో విశేషాలు అలంకరణ నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారి క్యూ లైన్ లన్నీ భక్తులతో నిండిపోయాయి. క్యూలైన్ల వద్ద ఈఓ ఉప కమిషనర్ ఏకాంబరం భక్తులకు మౌలిక వసతులు కల్పించారు. దగ్గరుండి క్యూలైన్‌లో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పర్యవేక్షించారు. ఆలయ అధికారక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.







# కోడి పందేలపై దాడులు

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని కొండాపురం పంచాయతీ పరిధిలోని వడ్డిపాలెం గ్రామం శివారులో ఆదివారం కోడి పందాల మీద దాడులు జరిపి నలుగురు వ్యక్తులను వాకాడు ఎస్సై నాగబాబు బృందం అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై నాగబాబు విలేకరులతో మాట్లాడుతూ సమాచారం మేరకు కోడి పందేలు ఆడుతున్న నాలుగు వ్యక్తులను అదుపులోకి తీసుకొగ, మూడు కోళ్లు, 1250 రూపాయలు ఆగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. దాడుల్లో ఎస్సై నాగబాబుతో పాటు కానిస్టేబుల్ రమణ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎన్ని జన్మలెత్తిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఋణం తీర్చు కోలేం

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఎన్ని జన్మలు ఎత్తిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఋణం కుప్పం ప్రజలు తీర్చుకోలేమని రాష్ట్ర ఏపి ఐఐసి డైరెక్టర్ ప్రేమకుమార్ పేర్కొన్నారు. కుప్పం మండల పరిధిలోని క్రిష్ణ దాసనపల్లి పంచాయతిలో పల్లోనిచెరువు, రాజనంచెరువు, బుడ్డోని చెరువు, పుల్లోనిచెరువు, పెద్దచెరువు, గాలింటోని చెరువు, పిల్లగాని చెరువు, సాకులోనిచెరువు, కన్యల చెరువు, సంద చెరువు, జోగిండ్ల చెరువులు నిండి మరవపోతున్న సందర్భంగా ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు చిత్రపటానికి, రైతులు పాలాభిషేకం చేశారు. ఎన్ని జన్మలెత్తిన ఆయన ఋణం తీర్చు కోలేమని, కుప్పంలోని ప్రజలు తరతరాలు గుర్తుంచుకుంటామని గంగ పూజ చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపి ఐఐసి డైరెక్టర్ ప్రేమకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడు తూ గతంలో పరిపాలించిన, జగన్ వలన రాష్ట్రం ఆర్థిక సమస్యలతో ఇబ్బందుల్లో వున్నా, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి లోకి తీసుకురావాలని, నవయువకుడిలా, సమయాన్ని ఏమాత్రం వృధా కానీయకుండా, రాష్ట్ర ప్రజలకోసం అహర్నిశలు శ్రమిస్తూ రాయలసీమ ప్రాంతంతో పాటు,చిట్ట చివరన వున్న కుప్పంకు క్రిష్ణా జలాలను తీసుకొచ్చి, కుప్పం ప్రాంత ప్రజల కలను, నిజం చేసిన అపర భగీరథుడు, భవిష్యత్తు తరాల తలరాతను మార్చిన మహానుభావుడు ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అని, ఎన్ని తరాల మారినా, ఆయన పేరు సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందన్నారు. రైతులు మంచి పంటలను ఎన్నుకొని, తద్వారా అధిక ఆదాయం పొంది, ఆర్థికవృద్ధి సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు రాజగోపాల్, స్థానిక క్లస్టర్, యూనిట్, బూత్,ఇన్చార్జ్‌లు శ్రీనివాసులు, మహేంద్ర బాబు, సుబ్రమణ్యం, జయప్ప, నాగరాజు, ప్రభు, బాలాజీ, నాయకులు సాంబశివం, హైదర్‌వలీ, వెడి, అబ్దుల్ గఫార్, భూషణ్ పాల్గొన్నారు.



# జీవిత పోరాటంలో ఓ మూగ తల్లి

## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కుమారుడి కోసం సహాయం కోరుతున్న భారతి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా మిట్టూరుకు చెందిన మూగ మహిళ భారతి జీవితం చూసిన వారెవరికైనా హృదయం కరిగి పోతుంది. మాట్లాడలేని దేహం ఉన్నా, ఆత్మవిశ్వాసం మాత్రం పర్వతంలా నిలిచింది. భర్త వదిలి వెళ్లిన తర్వాత ఆమెకు ఆపన్న హస్తం ఎవరూ లేకపోయినా, ఇద్దరు చిన్నారులను ఒంటరిగా పోషిస్తూ తల్లి ప్రేమకు అర్థం చెబుతోంది. తన స్వరంలేని గొంతుతో, చెమటతో కష్టపడుతూ ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్ స్విప్పర్‌గా పనిచేస్తోంది. నెలకు కేవలం 15,000 వేతనంతో ఇద్దరు కుమారులను చదివిస్తూ, అన్నం పెట్టి, బట్టలు కడిగి, జీవితం అనే సముద్రంలో తేలిపోకుండా పోరాడుతోంది. ప్రతి ఉదయం సూర్యోదయానికి ముందే లేచి, పనికి వెళ్లే భారతి మనసులో ఒక్క ఆలోచనే నా పిల్లలు బతకాలి, ఎదగాలి" అన్నది.అయితే ఇప్పుడు ఆ తల్లి జీవనయాత్రలో మరొక దారుణ పరీక్ష ఎదురైంది. ఆమె రెండో కుమారుడు నాగేశ్వర్య(8) తీవ్ర కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. క్రమం తప్పని డయాలసిస్ చికిత్సలు అవసరమవుతుండగా, వైద్యులు పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుందని చెప్పారు. నెలకు వచ్చే తక్కువ వేతనంతో, ఈ చికిత్స భారతి భరించ లేని స్థితిలో ఉంది.తన కుమారుడి ప్రాణం కాపాడాలని తపనపడు తున్న ఈ తల్లి ఇప్పుడు సహాయదాతల వైపు కన్నీటితో చూస్తోంది. మాట్లాడలేని నోరు ఉన్నా, హృదయం మాత్రం వినిపిస్తోంది. "నా కుమారుడికి ప్రాణం ఇవ్వండి" అని. కన్నతల్లి హృదయవేదనను విన్న వారెవరైనా చలించకుండా ఉండలేరు. చిత్తూరు పట్టణ ప్రజలు కూడా





ఈ తల్లి బాధను గమనించి, చిన్నా పెద్దా సహాయం అందించాలన్న చైతన్యం మొదలైంది. సామాజిక సేవా సంస్థలు కూడా ముందుకు రావాలని స్థానికులు కోరు తున్నారు. ఈ నేపథ్యంలో, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ దయతో ముందుకు వచ్చి, ఈ పేద తల్లికి ఆర్థిక సహాయం చేయాలని భారతి మనసారా విజ్ఞప్తి చేస్తోంది. ప్రజలంతా, అధికారులు, సేవా సంస్థలు కలిసొచ్చి ఈ తల్లి కన్నీళ్లు తుడవాలని, నాగేశ్వర్యకు కొత్త జీవితం ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నారు.ఈ కథనం కేవలం ఓ తల్లి బాధ మాత్రమే కాదు. ఇది మన సమాజం మనిషితనాన్ని పరీక్షించే సందర్భం కూడా. సహానుభూతి, మనసు, సహాయం ఇవే ఇప్పుడు భారతి కుటుంబానికి కావాల్సిన జీవనాధారాలు.

# పవిత్రోత్సవాలు ప్రారంభం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరిలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయ పవిత్రోత్సవాలు ఆదివారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. మొదటిరోజు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 9 నుండి 11 గంటల వరకు చతుష్టార్చన, పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. అనంతరం సీతారామ సమేత లక్ష్మణస్వామివారి ఉత్సవమూర్తులను విమాన ప్రదక్షిణగా యాగశాలకు వేంచేపు చేశారు. అనంతరం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8గంటల వరకు పవిత్ర హెూమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్ర మంలో ఆలయ సూపరింటెండెంట్ జ్ఞాన ప్రకాష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ముని హరిబాబు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## పెద్దపంజాణి మండలంలో

# గుప్త నిధుల తవ్వకాలు

### జెసిబి, కారు స్వాధీనం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలం వీరప్పల్లి అటవీ ప్రాంతంలో గుప్తనిధుల తవ్వకం కలకలం రేపుతోంది. పెద్దపంజాణి మండలం వీరప్పల్లి కొండపై గుప్తనిధుల తవ్వకాలపై పోలీసులు మెరుపుదాడి చేశారు. వైసీపీ జిల్లా కార్యదర్శి అధ్వర్యంలో స్వామీలతో కలిసి గుప్తనిధుల కోసం శనివారం అర్ధరాత్రి తవ్వకాలు చేపట్టారు. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని తవ్వకాలు చేపట్టిన వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇందులో వైయస్‌ఆర్సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రబెల్లి శ్రీనివాసులు, శ్రీనివాసులు, ప్రకాశ్, శ్రీనివాసరెడ్డి, రమేష్, శరవన్ కుమార్, శ్రీనివాసులు, సెంథిల్,జేసిజి డ్రైవర్ సునీల్‌ను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ తవ్వకాలలో ఒక జేసీబీ, ఒక కారు, నాలుగు టూ వీలర్లు స్వాధీనం చేసుకొన్నామని, ఘటనాస్థలి నుంచి స్వామీజీలతో సహా కొందరు పరార్ అయినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు పెద్దపంజాణి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గంధపు స్మగ్లర్ అరెస్టు -మూడు గంధపు మొట్లు స్వాధీనం

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** గంధపు చెట్లను నరికే స్మగ్లర్ను పట్టుకుని అతడి నుండి మూడు గంధపు మొట్టులను స్వాధీనం చేసుకున్నట్లు తిరుపతి సర్కిల్ అటవీ క్షేత్రాధికారి బి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం తమకు వచ్చిన రహస్య సమాచారం మేరకు తిరుమల బీట్ అధికారి మరియు బేస్ క్యాంప్ సిబ్బంది ఉదయం 5 గంటలకు ఆ బీటును తనిఖీ చేస్తున్నామన్నారు. అనంతరం 9 గంటల సమయంలో జాపాలి



పై భాగంలో తమందరు చెకింగ్ చేస్తుండగా సమీపంలో ఒక వ్యక్తి గంధపు చెట్లను నరుకుతున్న ట్లు తాము గుర్తించామన్నారు.వెంటనే అతడిని చుట్టుముట్టి పట్టుకుని అతని నుంచి మూడు గంధపు మొట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. వాటి బరువు 32 కేజీలు ఉన్నాయని, విలువ లక్ష రూపాయలు ఉంటుందన్నారు. పట్టుబడిన వ్యక్తి చంద్రగిరి మండలం, పాండురంగ వారి పల్లికి చెందిన జె.రాజశేఖర్‌గా గుర్తించామన్నారు. అతడి పై గంధపు చెట్ల అక్రమ నరికివేతగా గుర్తించి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో తిరుమల బీట్ ఫారెస్ట్ ఆఫీసర్ జే.అఖిల్, మావిళ్ళ మంద (పాప వినాశనం) బేస్ క్యాంపు వాచర్లు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# ముగిసిన రాష్ట్ర స్థాయి గోల్ షాట్ బాల్ పోటీలు

**ఎర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** ఎర్రావారిపాలెం మండలం, నెరబైలు గ్రామంలో జరిగిన రాష్ట్ర స్థాయి గోల్ షాట్ బాల్ పోటీలు ముగిసాయి. ఈ పోటీలలో పలు జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో బాలుర విభాగం నుండి మొదటి స్థానంలో విశాఖపట్నం, రెండవ స్థానంలో అనంతపురం, మూడవ స్థానంలో చిత్తూరు, బాలికల విభాగంలో మొదటి స్థానంలో అనంతపురం, రెండవ స్థానంలో వైఎస్సార్ కడప, మూడవ స్థానంలో చిత్తూరు జట్లు విజేతలుగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అతిథులుగా టీడీపీ మండల కన్వీనర్ రఘునందన్, టీడీపీ నాయకులు చలపతి విచ్చేశారు. విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనరల్ సెక్రటరీ రాజేంద్ర నాథ్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎం.మనోహర్ రెడ్డి, చిత్తూరు జిల్లా కార్యదర్శి వి.మురళి, అనంతపురం జిల్లా కార్యదర్శి ప్రసన్న కుమార్, కడప జిల్లా కార్యదర్శి తేజ వర్ధన్, రాష్ట్ర టోర్నమెంట్ డైరెక్టర్ ఎస్.నందిని, చిత్తూరు జిల్లా ఆర్గనైజింగ్ కమిటీ రమణ, దేవి, వివిధ జిల్లా కార్యదర్శు లు పాల్గొన్నారు.





విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.పూతలపట్టు 2.యాదమరి
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
గంగాధర నెల్లూరు నియోజకవర్గం :
1.గంగాధర నెల్లూరు
సూళ్లూరుపేట నియోజకవర్గం :
1.నాయుడుపేట


కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## నకిలీ, కల్తీ మద్యంపై వైయస్సార్ పార్టీ కార్యక్రమం, వైయస్సార్ పార్టీ శ్రేణులు హాజరుకావాలని బియ్యపు పిలుపు



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు సమావేశం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ మద్యాన్ని ఒక కుటీర పరిశ్రమల లాగా అన్ని ప్రాంతాల్లో కూడా తయారుచేసి ప్రజలు ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసనతెలియచేస్తూ, వైయస్సార్ పార్టీ ఆఫీసు నుండి శ్రీకాళ హస్తి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారికి వినతిపత్రం ఇచ్చే కార్యక్రమం జరుగుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజవర్గం మండల ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, మహిళలు, అనుబంధ విభాగాలు అధ్యక్షులు కమిటీ సభ్యులు మరియు కార్యకర్తలు, అనుబంధ విభాగాలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కృష్ణాపురం జలాశయంలో ఒక గేట్లు ద్వారా నీటి విడుదల



**కార్వేటినగరం మేజర్ న్యూస్ :** కార్వేటి నగరం మండలం అమ్మపల్లి పంచాయతీ లో ఉన్న కృష్ణాపురం జలాశయంలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీటిమట్టం డ్యాం లో పెరగడంతో ఆదివారం రాత్రి ఒక గేట్ ద్వారా నీటిని విడుదల చేశారు. చుట్టుపక్కల గ్రామాలను అప్రమత్తం చేశారు. ఇటు తమిళనాడు ఆంధ్ర సరిహద్దుల్లో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా హెచ్చరికను జారీ చేశారు. నీటిపారుదల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు.

## కోలాహాలంగా కృపా లక్ష్మి జన్మదిన వేడుకలు



**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్ :** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ కళాత్తూరు కృపా లక్ష్మి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఎస్ఆర్ పురం మండల ఎసి సెల్ అధ్యక్షుడు శ్యామ్ రాజ్ అభిమానులు కార్యకర్తలు నేతలు భారీ వేడుకగా నిర్వహించారు. ఆదివారం మండలంలోని కొత్తపల్లి మిట్ట గ్రామంలో భారీ బాణాసంచా వేడుకలతో పాటు, రికార్డ్ డాన్సు లతో, క్రేన్ ద్వారా భారీ గజమాల తో సత్కరించారు. అనంతరం నేతలు కార్యకర్తల మధ్య 100 కేజీల కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ యొక్క ఉత్సాహం చూస్తూ ఉంటే దీపావళి ఈరోజు జరిగినట్టుగా ఉందని అన్నారు నేను ఎన్నికల్లో ఓడిపోయిన మీ గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచి ఉన్నానని ఈ సంతోషం వెలకట్టలేనిదని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు గురవారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు మని, ఎంపీపీ సరిత జనార్ధన్, రజిని, యేసు రత్నం, సతీష్, శేషాద్రి, మాజీ సర్పంచ్ మనీ, సర్పంచ్ శ్రీనివాసులు, దొరస్వామి నీలమ్మ తదితర వైఎస్ఆర్సిపి, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అమర్నాథరెడ్డిని సన్మానించిన - ప్రవీణ్



**పలమనేరు మేజర్ న్యూస్ :** పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అమర్నాథరెడ్డిని ఇటీవల లండన్ కు వెళ్లి వచ్చిన అయినను పెద్దపంజాణి మండలం తుర్లపల్లి గ్రామానికి చెందిన పలమనేరు నియోజకవర్గం తెలుగు యువత నాయకుడు పగడాల ప్రవీణ్ ఎమ్మెల్యే గారికి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పగడాలగిరి తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ లో ఘనంగా దసరా వేడుకలు



**రొంపిచెర్ల మేజర్ న్యూస్ :** రొంపిచెర్ల మండలంలోని చెంచమ రెడ్డిగారిపల్లి 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ లో ఘనంగా దసరా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా విద్యుత్ సబ్ స్టేషన్ లో ఆయుధ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ దసరా వేడుకల్లో విద్యుత్ శాఖ ఏఈ రాంప్రసాద్ రెడ్డి, జూనియర్ ఇంజినీర్ ప్రవీణ్, లైన్ ఇన్స్పెక్టర్లు లైన్ మెన్లు, షిఫ్ట్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ ఇంజనీర్ల సమస్యలను పరిష్కరించాలి



**- ఇంజనీర్ల పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి**
**- కూటమికి ఏపీ పంచాయతీ రాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సంగీతరావు, గౌరవ అధ్యక్షులు మురళీకృష్ణ నాయుడు**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్రం లో ఆటో డ్రైవర్ల కంటే దయనీయంగా పంచాయతీరాజ్ ఇంజనీర్ల పరిస్థితి మారిందని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె సంగీతరావు, గౌరవ అధ్యక్షులు మురళీకృష్ణమనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి ఆఫీసర్స్ క్లబ్ లో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు సంగీతరావు, గౌరవ అధ్యక్షులు మురళీకృష్ణ నాయుడు హాజరయ్యారు. సంగీతరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పంచాయతీ ఇంజనీర్లు గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సైనికులా పనిచేసిన వారిపై కేసులు నమోదు చేయడం బాధాకరమన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు వెంటనే స్పందించి ఆ కేసులను ఎత్తివేయాలన్నారు. ఖాళీగా ఉన్న 619 సెక్షన్ ఆఫీసర్లు ఏపీపీఎస్సీ ద్వారా వెంటనే భర్తీ చేయాలన్నారు. మూడు వేల కోట్లు విలువ చేసే ఎం జి.ఎన్.ఆర్ ఈజి ఎస్ పనులు చేసినందుకు పంచాయతీ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కు అడ్మినిస్ట్రేటివ్ చార్జెస్ మూడు శాతం వెంటనే విడుదల చేయాలని తెలిపారు. సెక్షన్ ఆఫీసర్స్ అందరికి మూడువేల రూపాయలు ఎఫ్ టి ఏ ఇవ్వాలన్నారు. డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ పోస్టులలో 30% పంచాయతీరాజ్ ఇంజనీర్లకు కేటాయించాలని తెలిపారు. గత ప్రభుత్వంలో ఇంజనీర్ల పరిస్థితి దారుణంగా ఉండేదని ప్రస్తుతం కూటమి వెంటనే స్పందించి పంచాయతీ ఇంజనీర్ల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో డిసెంబర్ నుండి దశలవారీగా ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. అనంతరం మురళీకృష్ణ నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పంచాయతీ ఇంజనీర్లకు మరింత స్వేచ్ఛ ఇస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడుపుతామన్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీ ఇంజనీర్లు ఎన్నో సేవలు చేసిన చివరికి వారిపై కేసులు పెట్టి నానా విధాలుగా హింసించిన విధానాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం జేఈలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని వారి పని భారాన్ని తగ్గించేందుకు వెంటనే ఖాళీలను భర్తీ చేయాలన్నారు. పంచాయితీ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్లో ఇంజనీర్లు రిటైర్డ్ అవుతున్నారు తప్ప ఖాళీలను భర్తీ చేయకపోవడం వలన పంచాయతీ ఇంజనీర్లు పడుతున్న కష్టాలు అన్ని ఇన్ని కావన్నారు. ఇప్పటికైనా సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు వెంటనే స్పందించి పంచాయతీ ఇంజనీర్ల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు, పంచాయతీ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## 2025 డిఎస్సి ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**చంద్రగిరి, మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, పనపాకం పంచాయతి, అరిగిలవారిపల్లెలో 2025 డిఎస్సీలోఎంపిక అయిన ఉపాధ్యాయులు ఎనిమిది మందిని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అరిగిల రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వివరాలు ఇలా ఉన్నాయి ఎపి మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గా బి.లిషా నందని గంగాధర్, స్కూల్ అసిస్టెంట్గా దళవాయి సూర్య లోకనాథం, పిడి(పిఇటి)గా బొజ్జా సుమలత, చిరంజీవి, యస్.జిటి (ఉపాధ్యాయులు) గా కె.డిలీప్ కుమార్, దళవాయి సురేంద్ర, ఆవుల కళ్యాణి, అరిగెల బానుప్రకాష్, డి.మహేష్, ఎంపికైన ఎనిమిది మందికి ఘనంగా సత్కరించారు. పనపాకం పంచాయతీలోని పాతపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అరిగెల రామచం ద్రయ్య, ఉపాధ్యాయ వృత్తిపై గౌరవంతో, గ్రామంలోని మిగిలిన వారు కూడా ఇలాగా ఉద్యోగాలు సాధించాలని లక్ష్యంతో అరిగిలవారిపల్లె గ్రామంలో ఎంపికైన ఎనిమిది మందికి శాలువా కప్పి,సర్వేపల్లి రాధా కృష్ణ ఫోటో, స్వీట్ బాక్స్ లను ఆదివారం అందజేసి ఘనంగా సత్కరిం చారు. ఆయన మాట్లాడుతూ ఒకే గ్రామంలో ఎనిమిది మంది 2025 డీఎస్సీలో ఉపాధ్యాయ వృత్తిలో ఎంపిక కావడం గ్రామానికే కాదు జి ల్లాకే గర్వకారణమని ఆయన అన్నారు.డియస్సీలో ప్రయత్నం చేసి ఆఫ్ మార్కు, ఒక మార్కు తో అర్హత సాధించలేని అభ్యర్థులు కూ డా ఈ గ్రామంతో ఉన్నారంటే అతిశయోక్తి కాదన్నారు.వచ్చే డీఎస్సీలో మిగిలిన వారందరూ కూడా ఉపాధ్యాయులుగా ఎంపిక అవ్వాలని ఆశిస్తున్నానన్నారు. ప్రతి విద్యార్థి తమ లక్ష్యాన్ని సాధించే విధంగా లక్ష్యసాధనలో ముందుకెళ్లాలన్నారు. మీ తల్లిదండ్రుల పడిన కష్టాలను మీరు పడకుండా మంచిగా చదువుకొని ప్రయోజకుల అవ్వాలని ఆయన ఆకాంక్షించారు. తాను రిటైర్డ్ ప్రధానోపా ధ్యాయులుగా ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పానని అందులో ఎందరో ప్రయోజకులయ్యారన్నారు. నూతనంగా ఎంపికైన ఉపాధ్యా యులందరూ మీ సారథ్యంలో ఎందరో విద్యార్థులను సన్మార్గంలో విద్యను నేర్పి వారు మంచి ప్రయోజకులుగా అయ్యేందుకు మీరు కృషి చేస్తారని ఆశిస్తున్నాను అన్నారు. ఈ సన్మాన కార్యక్రమం లో ఆవుల క్రిష్ణయ్య (గార్డు) గేనే సుబ్బయ్య, జూ పార్క్ మాజీ డైరెక్టర్ మణి యాదవ్, అరిగిల కృష్ణ, బీమరాజు, స్థానిక ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దీపావళి కైనా డిఏలు బకాయిలు మంజూరు చేయండి



**పలమనేరు మేజర్న్యూస్ :** రాష్ట్రంలో ఉన్న 13 లక్షల మంది ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ఆర్థిక సంబంధమైన వాటి పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏపీ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేట్ అధ్యక్షులు వి.గురు రాజారావు స్థానిక నియోజకవర్గ నాయకులు గౌస్, ఆర్ముగం, కృష్ణమూర్తి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎన్జీవో ఆవరణంలో జరిగిన రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల నియోజకవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వి.గురు రాజారావు మాట్లాడుతూ.... ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పెన్షనర్లకు 2018 నుండి చెల్లించవలసిన డి ఎ, డి ఆర్ పి ఆర్ సి బకాయిలు సుమారు 30 వేల కోట్లు పెండింగ్లో ఉన్నాయన్నారు. రిటైర్మెంట్ తర్వాత కూడా గ్యా డ్యూటీ లీవ్ ఎన్ కాష్ మెంట్ చెల్లించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ప్రత్యేకించి పెన్షనర్లకు 2018 నుండి ఈనాటి వరకు వేలమంది చనిపోయారని వారి వారసులకు కూడా ఈనాటికి బకాయిలు చెల్లించకపోవడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడడానికి ప్రధాన పాత్ర పోషించిన ఉద్యోగ ఉపాధ్యాయులు కార్మికులు పెన్షనర్లు సంపూర్ణ సహకారాన్ని అందించిన సేవలను ప్రభుత్వం గుర్తించుకోవాలన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలను గుర్తించుకోవాలని 12వ వేతన కమిటీ ఏర్పాటు చేసి 30 శాతం ఐ ఆర్, ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర గౌడు, మోహన్, గురు స్వామి నాయుడు, నాగభూషణం, సాంబయ్య,సోమశేఖర్, బాల సుబ్రమణ్యం, పురుషోత్తం, రామానాయుడు, రెడ్డమ్మ, భద్రమ్మ, నిజాం సాహెబ్, వినాయక,సుబ్రహ్మణ్యం, మస్తాన్, జగదీష్, లక్ష్మీదేవి, సుబ్రహ్మణ్యం శెట్టి, రెడ్డప్ప, నారాయణరెడ్డి, నజీర్ భాష, స్వామినాథన్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎఎస్ఐకి నివాళులు అర్పించిన జీజెఎం చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ చెన్నకేశవులునాయుడు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** చిత్తూరు రూరల్ మండలం... పాలూరు గ్రామ పంచాయతీ చెందిన పాలెం తోపు గ్రామానికి చెందిన గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేష్ తండ్రి మురగయ్య (రిటైర్డ్ ఏఎస్ఐ) అనారోగ్య కారణంతో మృతి చెందారు. గతంలో ఏఎస్ఐగా పనిచేసి పదవి విరమణ పొందారు. ఈయన తెలుగుదేశం పార్టీ కొరకు ఎనలేని సేవలు అందించారన్నారు. అతని మృతికి సంతాపంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ తండ్రి జి.జే.ఎం చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవులు నాయుడు, జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షులు చంద్రప్రకాష్, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, చిత్తూరు జిల్లా క్రిస్టియన్స్ అధ్యక్షులు మేషక్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు శశికర్ బాబు, మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రఘు, శ్యామ్, సుధీర్, మనోహర్, తులసి, ప్రసాద్, పాండురంగయ్య, చల్లా, చిట్టి, చెన్నయ్య, దాము, తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు.

# కొట్టే సాయిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన మాజీ కౌన్సిలర్ రావిళ్ళ కళ్యాణి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర ఆలయం పాలక మండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ సమర్ధవంతమైన నాయకుడని తెలుగుదేశం పార్టీ నాయకురాలు, మాజీ కౌన్సిలర్ రావిళ్ళ కళ్యాణి స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి దేవాలయ చైర్మన్ గా ఉత్తర్వులు అందుకున్న కొట్టే సాయిని శ్రీకాళహస్తి పట్టణం ఆయన నివాస గృహంలో మాజీ కౌన్సిలర్, టిడిపి పార్టీ సీనియర్ నాయకురాలు రావిల్ల కళ్యాణి ఆమె కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. రావిళ్ళ కళ్యాణి మాట్లాడుతూ వాయు లింగేశ్వర సేవలో కొట్టే సాయి ప్రసాద్ పై శివయ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. శ్రీకాళహస్తి ఆలయ అభివృద్ధి కొట్టే సాయితోనే సాధ్యమన్నారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర ఆలయంకు చైర్మన్గా కొట్టే సాయి ప్రసాద్ చైర్మన్గా పగ్గాల చేపట్టినందుకు సంతోషం వ్యక్తం చేశారు. పదవి బాధ్యతలు చేపట్టకముందు ఎలా ఉన్నారో ఆలయ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా ఓ సామాన్య భక్తుడులా గా శివయ్యకు సేవలు అందించాలని కోరారు. శ్రీకాళహస్తీశ్వర జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు ఆశీస్సులు ఎల్లవేళలా మీపై మీ కుటుంబ సభ్యులపై ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుని ప్రార్థిస్తున్నానని రావిల్ల కళ్యాణి తెలిపారు. చైర్మన్ కొట్టేసాయి మాట్లాడుతూ గతంలో మీరు శ్రీకాళహస్తి పట్టణంలో మాజీ కౌన్సిలర్ రావిళ్ళ కళ్యాణి చేసిన సేవలు మరువలేనివన్నారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి మీ సూచనలు సలహాలతో శ్రీకాళహస్తి దేవాలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సహకరించాలని మాజీ కౌన్సిలర్ రావిళ్ళ కళ్యాణిని ఈ సందర్భంగా కోరారు. ఆలయంలో ఎటువంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా చర్యలు చేపడతానని చెప్పారు. ఈనెల 26న ఆలయ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టేందుకు సన్నహాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఘనంగా టిడిపి నేత ఎన్ పార్థసారథి జన్మదిన వేడుకలు



**నాయుడుపేట, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నాయకులు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ భర్త ఎన్.పార్థసారథి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం పట్టణంలోని మేరీ అనాథ వృద్ధాశ్రమంలో టిడిపి నేత ఆకుల కుబేరు మణి ఆధ్వర్యంలో టిడిపి నేత పార్థసారథి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుబేరు మణి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్ పార్థసారథి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, ఆనందంగా ఉంటూ ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బల్లి ముత్యాలయ్య, లక్ష్మీపతి, ఆశ్రమ నిర్వాహకులు సునీత బెన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ఎం ముట్టుకూరు ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో దుర్యోధన వధ



**తవణంపల్లి, మేజర్ న్యూస్ :** తవణంపల్లి మండలం ముట్టుకూరు గ్రామంలో ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో దుర్యోధన వధ మహా భారతం గత నెల సెప్టెంబర్ 25 గురువారం నుండి ఆదివారం వరకు జరుగుతుంది. ఇందులో భాగంగా ఆదివారం దుర్యోధన వధ ముత్తుకూరు గ్రామస్తులు యూత్ వారిచే హరికథ కాలక్షేపం గ్రామస్తులు ఆధ్వర్యంలో గాన కోకిల తిరుపతి వాస్తవ్యులు జి గీత వాణి హరికథ జరిగింది గత నెలగా జరిగిన ఆఖరి ఘట్టంలో దుర్యోధన బాధతో మహాభారతం ముగిసింది నాటకం గంగయ్య మురుగన్ మనీ బృందం చే రాత్రి నాటకం జరిగింది కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామస్తులు మత్యం పంచాయతీ ముత్తుకూరు పంచాయతీ బొమ్మాయిపల్లి తదితర గ్రామాల నుంచి దండోపదండలుగా వచ్చి హరికథ నాటకమును తిలకించారు ఈ కార్యక్రమంలో నాటకం బాబు వినాయక అశోక్ దొరసాని జయశంకర్ జై నాగయ్య ముట్టుకూరు ధర్మకర్త జయరాం రెడ్డి గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొన్నారు.



# జనసేన నాయకులు పేట బ్రదర్స్ మిత్రబృందం ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు దుస్తులు పంపిణీ



**తొట్టంబేడు, మేజర్ న్యూస్ :** తొట్టంబేడు జనసేన పార్టీ పర్యటనలో భాగంగా తొట్టంబేడు మండలం పొయ్య పంచాయతీలో ఎస్టీ కాలనీలో అక్కడున్న గిరిజనులు 50 మందికి పైగా చిన్నపిల్లలు ఉన్నారని వాళ్లకి దుస్తులు ఏర్పాటు చేస్తే బాగుంటుందని అక్కడ ప్రజలు కోరుకోవడం జరిగింది. స్వయంగా కాలనీకి వెళ్లి అక్కడున్న పిల్లలకు దుస్తులు ఏర్పాటు చేయడం జరిగింది, పిల్లలు, తల్లిదండ్రులు చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, గంధం శ్రీను, మనీ, డాక్టర్ నక్క ప్రసాద్, ఆరిఫ్, మహేష్, ప్రదీప్ కుమార్, నవీన్, మహేష్, దినేష్, కల్లిపూడి వెంకటేష్, రమేష్ బాబు, మునిచంద్ర, రాజా, గణేష్, ముని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మి జన్మదిన వేడుకలు



**పెనుమూరు, మేజర్ న్యూస్ :** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఉప ముఖ్యమంత్రి కె. నారాయణస్వామి కుమార్తె అయిన గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ సమన్వయకర్త కె.కృపా లక్ష్మి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఏ నవీన్ కుమార్ రెడ్డి, పెనుమూరు మండలంలో సాతంభాగం పంచాయతీ సర్పంచ్ జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కట్ చేసి కృపా లక్ష్మి కి జన్మదిన వేడుకలు నిర్వహించి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మండల ప్రజలు తరఫున ఆ కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో మీరు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని,నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా బూత్ కమిటీ కన్వీనర్ లోకేష్ రెడ్డి,పిఏ సుబ్రహ్మణ్యం,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి మెగా జాబ్ మేళాకు స్పందన



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు ఆద్విక ఎంటర్ప్రైజెస్ వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బొజ్జల బృందమ్మ ఉద్యోగలకు ఎంపికైన వారికి నియామక పత్రాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ బొజ్జల సుధీర్ రెడ్డి నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముత్యాలమ్మ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం ఆలయ కమిటీ సభ్యులు దువ్వూరు అనిత




**వాకాడు, మేజర్‌న్యూస్:** ముత్యాలమ్మ అమ్మవారికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పన కోసం కృషి చేస్తూ, అమ్మవారికి సేవ చేసే భాగ్యం దొరికిందని దువ్వూరు అనిత రెడ్డి అన్నారు. ఆదివారం ముత్యాలమ్మ ఆలయంలోని గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో అధికారుల సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ కి, చైర్మన్ దశరథ రామ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం వాకాడు మండలం కల్లూరు, కొత్తపాలెం, మండల ప్రజలు అనిత రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి సీనియర్ నాయకుడు తన భర్త జనార్దన్ రెడ్డి సహకారంతో ముత్యాలమ్మ ఆలయానికి మెరుగైన వసతులు కల్పన కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని, అదేవిధంగా అమ్మవారికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేకమైన వసతులు సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా కలిసి పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు ఆమెకు అభినందనలు తెలిపారు.

# కాలినడకన వెళ్లే భక్తులను అడ్డుకున్న సెక్యూరిటీ సిబ్బంది

**13వ తేదీ దర్శనం టోకెన్లు ఉన్న భక్తులు అదే రోజు ఉదయం 6 గంటలకు వెళ్ళాలి దీంతో శ్రీనివాస మంగాపురం వద్ద ఆగిపోయిన శ్రీవారి భక్తులు**



**చంద్రగిరి మేజర్ న్యూస్** శ్రీవారి మెట్టు ద్వారా కాలినడకన వెళ్లే భక్తులను తిరుమల తిరుపతి దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది ఈరోజు విలు లేదని భక్తులను అడ్డుకున్నారు. దీంతో భక్తులు ఏమి చేయలేక శ్రీనివాసమంగాపురంలో ఆగిపోయారు వివరాలు ఇలా ఉన్నాయి. 13వ తేదీ దర్శన టోకెన్లు కలిగిన భక్తులు శ్రీవారి మెట్టు ద్వారా తిరుమలకు కాలినడకన వెళ్లేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీనివాస మంగాపురానికి విచ్చేశారు. అయితే దర్శన టికెట్లను పరిశీలించిన సెక్యూరిటీ సిబ్బంది మీరు ఈరోజు వెళ్లకూడదని వారికి చెప్పారు వారిని వెళ్ళనీయకుండా అడ్డుకున్నారు. 1200 మెట్ల వద్ద 13వ తేదీ టోకెన్లు ఈరోజు స్కాన్ కావాని దీంతో ఇబ్బంది పడాల్సి వస్తుందని మీరు 13వ తేదీ ఉదయం 6 గంటలకు దర్శనానికి వెళ్లాలని సెక్యూరిటీ సిబ్బంది భక్తులకు తెలిపారు. దీంతో భక్తులు చేసేది ఏమీ లేక శ్రీనివాస మంగాపురంలో సెక్యూరిటీ సిబ్బంది వారిని అడ్డుకోవడంతో అక్కడే నిలిచిపోయారు.

**ఆటో డ్రైవర్ల పై చర్యలు తీసుకోవాలి**

భక్తులు మాట్లాడుతూ, తిరుపతి రైల్వే స్టేషన్, అలిపిరి, శ్రీనివాసం, విష్ణు నివాసం వద్ద ఆటో డ్రైవర్లు మోసం చేసి మనిషికి 200 రూపాయల టికెట్లు తీసుకొని మంగాపురం వద్ద వదిలి వెళ్ళారని భక్తులు తెలిపారు. ఆటో డ్రైవర్ల మోసాలపై టీటీడీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## గంగమ్మకు రూ.25వేలు విరాళం

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయానికి దాత రూ.25 వేలు విరాళంగా అందించారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన కృష్ణవేణి ఆదివారం ఆలయంలో ఈఓ ఉప కమిషనర్ ఏకాంబరంకు నగదును విరాళంగా అందిం చారు. అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు.

# శ్రీ శుకబ్రహ్మాశ్రమం ఆధ్వర్యంలో భక్తి ప్రవచనాలు

**- దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు**



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి శుకబ్రహ్మ ఆశ్రమం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రహ్లాద భక్తి ఆధ్యాత్మిక ప్రవచనాలు చివరి రోజు సందర్భంగా ఆదివారం ఉపన్యాసకులు శ్రీనివాస రామానుజ దాసు, శుక బ్రహ్మ ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ విద్యా స్వరూపానందగిరి స్వామి వారికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వామి అమ్మవార్ల చిత్రపటం అందజేసి శేష వస్త్రం సత్కరించినారు. ఈ సందర్భంగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీ శుకబ్రహ్మాశ్రమం ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ విద్యా స్వరూపానందగిరి స్వామి ఆధ్వర్యంలో ఉపన్యాసకులు శ్రీనివాస రామానుజ దాసు ప్రహ్లాదభక్తి ఆధ్యాత్మిక ప్రవచనలు శ్రీకాళహస్తి పట్టణ ప్రజలకు అందించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ ప్రవచనలు వినడం వల్ల ఆధ్యాత్మిక చింత కలుగుతుందని అదేవిధంగా మనుషులలో అహంకారం అహంభావం తొలగిపోతుంది ఆధ్యాత్మిక చింతనతో సన్మార్గంలో సాగి మోక్షమార్గాన్ని పొందాలన్నారు. అదేవిధంగా గురువులే మాధవుల ప్రతిరూపమని గురువు ఎడల భక్తి భయంతో ఉంటూ భక్తి యోగం సాధన ద్వారా ముక్తి యోగం పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రత్నం రెడ్డి, పెట్ట జనార్ధన్, మొగరాల గణేష్, ఉదయ్ కుమార్, తేజు, బాల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై పారుతున్న నీరు..

## పట్టించుకోని అధికారులు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:**
మండలంలోని పెద్ద ఎల్లకుంట్ల పంచాయతీ ఊటూరులో తాగునీరు వృథా అవుతున్నా ఎవరూ పట్టిం చుకోలేదు. చౌడేపల్లి బోయకొండ ప్రధాన రహదారిలో ఊటూరు గ్రామం ఉంది. రహ దారికి పక్కనే ఓ కొళాయి నుంచి నీరు వృథా గా పోతున్నప్పటికీ అధికారులు గ్రామస్తులు పట్టించుకోకపోవడం గమనార్హం. నీరంతా రోడ్డుపై వృధాగా ప్రవహిస్తున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని ఊటూరు గ్రామంలో మంచినీటిని సరఫరా చేసే కొళాయిలను మరమ్మత్తు చేయించాలని పలువురు కోరుతునారు.



# బుడమలకుంట చెరువు గండి..

## రైతులు అప్రమత్తంగా ఉండాలి పందిళ్ళపల్లి సర్పంచ్ మరియు విఆర్ఓ!



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి మండలం పందిళ్ళపల్లి పంచాయతీ కొత్తపల్లి గ్రామం శివారులో శెట్టిపేట మరియు పందిళ్ళపల్లి పంచాయతీల రెవెన్యూ పైకి గల బుడమలకుంట చెరువు కి గండి పడటం జరిగింది. ప్రజలు మరియు రైతులు అప్రమత్తంగా ఉండాలని వీఆర్వో మల్లికార్జున రెడ్డి మరియు పందిళ్ళపల్లి సర్పంచ్ కదిరిపతి ఈ విషయం పై రైతులకు హెచ్చరించడం జరిగింది. ఇదివరకే సంబంధిత అధికారులు పరిశీలించి ప్రయత్నం చేయగా రాత్రి సమయం కావడంతో ప్రయత్నం విప్లవం కావడంతో వెలుతిరగారు. కానీ చెరువుకు దిగువన దాదాపుగా 80 నుండి 100 ఎకరాలు వరకు సాగు భూముల కలవు. కావున సంబంధిత అధికారులు దీనిపై తగు చర్యలు తీసుకొని చెరువు కట్టను మరియు ప్రమాదం పుంచుకుంటున్న స్థలంను త్వరగా నిలుపుదల చేయవలసిందిగా రైతులు కోరడం జరిగింది. అదే విధంగా సంబంధిత అధికారులు నేడు దీనిని పూర్తిస్థాయిలో నిలుపుదల చేస్తామని రైతులకు మరియు్ను గ్రామస్తులకు తెలియజేసి అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించడం జరిగింది.

## రజకులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే

# కూటమి ప్రభుత్వ లక్ష్యం..

**రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి..** | **రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి**



**తిరుపతి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని రజకులందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అని రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి తెలిపారు. ఆదివారం తిరుపతిలో రాష్ట్ర రజక కార్పొరేషన్ పాలకవర్గం రజక కార్పొరేషన్ డైరెక్టర్లు కరాటే చంద్ర, మదన్మోహన్ ల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ సావిత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని దేవాలయాలలో బెడ్ షీట్లు ఉతికే కాంట్రాక్టును మన రజకులకు చెందేలా చొరవ చూపుతామని చెప్పారు. బీసీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన వారందరికీ రుణాలు ఇప్పిస్తామని, తీసుకున్న రుణాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గతంలో ఎంతోమంది రజక సంఘం నేతలు మన సమస్యలపై పోరాటాలు చేశారని వారి ఆశయాన్ని నెరవేర్చేందుకు మనమంతా కలసికట్టుగా ఐక్యంగా ముందుకు నడుద్దామని పిలుపునిచ్చారు. మన రజక కులాన్ని ఎస్సీ జాబితాలో చేర్చాలని ఎప్పటినుంచో ప్రభుత్వాలను కోరుతున్నామని, త్వరలో మన ఆశయం కల, నెరవేరబోయే రోజులు దగ్గరపడ్డాయని చెప్పారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా అమలాపురం పార్లమెంటు పరిధిలో, రాజమండ్రిలో, విశాఖపట్నంలలో రాష్ట్రస్థాయి రజక సదస్సులు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. త్వరలో మూడవ సదస్సు ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో నిర్వహించుకోబోతున్నట్లు పేర్కొన్నారు. రజకులను ఏసీ జాబితాలో చేర్చేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, సంఘీభావం తెలిపారని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర రజక జనసేవ సంఘం అధ్యక్షులు అక్కినపల్లి లక్ష్మయ్య రజక సాధికార తిరుపతి జిల్లా అధ్యక్షులు అశోక్, రజక జన సేవా సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లెల నాగరాజు రజక ఉద్యోగ సంఘం అధ్యక్షులు గంధం బాబు, టిడిపి తిరుపతి పార్లమెంటు కార్యదర్శి చెంబకూరు రాజయ్య, రజక సంఘం రాష్ట్ర నేతలు సాకలి శంకర్ బాలాజీ రజక సంఘం వెంకట్ మణి, లింగేశ్వర రజక సంఘం అధ్యక్షులు సుధాకర్ కేటి రోడ్డు శివ అబ్బ ఈశ్వర్ ఓబీసీ అధ్యక్షులు దేవానంద్ జనసేవ ప్రధాన కార్యదర్శి మునుస్వామి రమేష్ ఉమాపతి పాల్గొన్నారు.